

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

సంపుటి : 14 | సంచిక : 52 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 20-02-2026 | పేజీలు : 12 | వెల : 03/-


నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు



## హెరిటేజ్-నాణ్యతలో రాజీ పడబోం -నారా భువనేశ్వరి

అమరావతి, ఫిబ్రవరి 19 పల్లె వెలుగు



33 ఏళ్లుగా ప్రతి ఇంటికీ తాజా, ఆరోగ్యకరమైన పాల ఉత్పత్తులు అందిస్తూ, ప్రతి పాడి రైతుకూ సాధికారత కల్పించడమే హెరిటేజ్ లక్ష్యమని హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు. రైతుల సాధికారత, పారదర్శకత కోసం తమ సంస్థ పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం(ఎక్స్)లో నారా భువనేశ్వరి ట్వీట్ పెట్టారు.రూ.4 కోట్ల సంస్థగా ప్రారంభమై రూ.4,000 కోట్ల సంస్థగా ఎదిగినా.. నాణ్యత విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదని నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. అన్ని ఉత్పత్తులూ 25 నాణ్యత పరీక్షలు దాటిన తర్వాతే.. మీ ఇంటికి చేరుతున్నాయని చెప్పారు. 500కి పైగా నిపుణులు ఈ ప్రమాణాలను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. తొమ్మిది రాష్ట్రాల్లో దాదాపు 3 లక్షల మంది రైతులతో తాము పారదర్శకత, న్యాయమైన ధర, సమయానికి చెల్లింపులు అనే సూత్రాలపై ముందుకు సాగుతున్నామని వ్యాఖ్యానించారు. ఈ వీడియోను పూర్తిగా వీక్షించి నిజాన్ని మీరే చూడండి. ఎందుకంటే చూసిందే నమ్మండని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.

## జగన్‌కు ఉన్న రోగం ఏంటో గూగుల్ కూడా చెప్పలేకపోతోంది-అనిత

అమరావతి, ఫిబ్రవరి 19: పల్లె వెలుగు



వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న రోగం ఏంటో గూగుల్ కూడా చెప్పలేకపోతోందని హోంమంత్రి అనిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్ జగన్ ఒరిజినల్ హ్యాబిట్యుయల్ క్రిమినల్ అని అన్నారు. చెప్పిన అబద్ధాన్ని పదే పదే 3 గంటలు ప్రెస్ మీట్‌లో చెప్పినందుకు గిన్నిస్ రికార్డు కూడా ఇవ్వొచ్చంటూ ఎద్దేవా చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'హెరిటేజ్ సంస్థపై బురద చల్లటమే పనిగా పెట్టుకున్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారు'.'హెరిటేజ్ సంస్థ అన్ని విషయాలనూ వెబ్‌సైట్‌లో పారదర్శకంగా పెడితే వాటిని పట్టుకుని ఏదో జరిగిపోతోందని చెప్పే ప్రయత్నం చేశారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ కొన్ని ఉత్పత్తులు కొనుగోలు చేస్తే తప్పేంటి. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకూ నెయ్యి సరఫరా చేయలేదు. జగన్‌తో సావాసం చేసేసరికి బొత్సకు.. నెయ్యికి, చీజ్‌కు తేడా తెలీకుండా పోయింది. హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవాలని బొత్సకు తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలూ బయటపెడుతున్నాం'.

## భగ్గుమన్న ముడిచమురు ధరలు

●స్టాక్ మార్కెట్ చరిత్రలో మరో చీకటిరోజు

పల్లె వెలుగు




ఇరాన్ అణు కార్యక్రమాలపై అమెరికా మిలిటరీ దాడులకు సిద్ధమవు తోందన్న వార్తలు అంతర్జాతీయ మార్కెట్లను భయపెట్టాయి. యుద్ధ ఉద్రిక్తతల వల్ల బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ఒక్కరోజే 4 శాతం పైగా పెరిగి 71 డాలర్లకు చేరుకుంది. భారత్ తన అవసరాల కోసం చమురు దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతుంది కాబట్టి.. ధరల పెరుగుదల ద్రవ్యోల్బణానికి దారితీస్తుందన్న భయం మార్కెట్‌ను దెబ్బతీసింది. పలు పరిణామాలతో భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో మరో చీకటి రోజు నమోదైంది. ట్రంప్ చర్యలతో మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. హోర్ముజ్ జలసంధి మీదుగా చమురు రవాణాకు ఆటంకం కలుగుతుందనే ఆందోళన ఇన్వెస్టర్లలో అమ్మకాల ఒత్తిడిని పెంచింది.

## జీహెచ్‌ఎంసీ విభజనపై హైకోర్టు ఆగ్రహం




పల్లె వెలుగు

జీహెచ్‌ఎంసీని రాష్ట్ర ప్రభుత్వం మూడు కార్పొరేషన్లుగా విభజించిన విషయం తెలిసిందే. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు గ్రేటర్ సైబరాబాద్, గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. కాగా జీహెచ్‌ఎంసీ విభజనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2027 జనగణన నేపథ్యంలో సరిహద్దుల మార్పుపై కేంద్ర ప్రభుత్వం ఫ్రీజ్ విధించినా, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిబంధనలకు విరుద్ధంగా జీహెచ్‌ఎంసీని విభజించారని గురువారెడ్డి అనే వ్యాపారి పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విభజనపై స్టే విధించాలని పిటిషనర్ కోరారు. ఈ నేపథ్యంలో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మూడు కార్పొరేషన్లకు కొత్త కమిషనర్లను కూడా నియమించింది.

## రాజుగా మంత్రిగా రేవంత్ ఫెయిల్

### రెండేండ్లలో హైదరాబాద్‌కు చేసిందేమీలేదు : వివేకానంద్

హైదరాబాద్, ఫిబ్రవరి 18 :



నేను రాజు, నేనే మంత్రినని తనకు తాను ప్రకటించుకున్న రేవంత్‌రెడ్డి.. అటు ముఖ్యమంత్రిగా, ఇటు మున్సిపల్‌శాఖ మంత్రిగా ఘోరంగా ఫెయిలయ్యారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, విప్ వివేకానంద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రెండేండ్ల పాలనలో హైదరాబాద్‌లో ఏ ఒక్క అభివృద్ధి పనిచేయలేదని, నగరవాసులకు మౌలిక వసతుల కల్పనలో విఫలమయ్యారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో చీరెలు పంచడం, రివ్యూలు చేయడం మినహా ఒరగబెట్టిందేమీలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో హంగు, ఆర్భాటాలు, ప్రకటనలు తప్ప చేసిందేమీలేదని ధ్వజమెత్తారు.

## ప్రజాతీర్పుపై కాంగ్రెస్ కత్తి!

- ⇨ పజాతీర్పుపై కాంగ్రెస్ కత్తి!
- ⇨ పరాకాష్టకు అధికారపార్టీ గూండాగిరీ
- ⇨ హంగ్ మున్సిపాలిటీల్లో అరాచకపర్వం
- ⇨ దొడ్డిదారిన మున్సిపల్ గద్దెనెక్కే కుతంత్రం
- ⇨ క్యాతనపల్లిలో ప్రజాస్వామ్య హననం
- ⇨ పోలీసుల అండతో రెచ్చిపోయిన వైనం
- ⇨ మంత్రి కనుసన్నల్లో దళితనేతపై దౌర్జన్యం



మున్సిపల్ చైర్మన్ ఎన్నికల వేళ హస్తం పార్టీ గూండాగిరీ పరాకాష్టకు చేరింది. ఇప్పటికే అధికార, ధన బలంతో కొన్ని హంగ్ మున్సిపాలిటీలను అడ్డదారిన ఖాతాలో వేసుకున్నది. మిగిలిన చోట్ల కూడా దొడ్డిదారిన గద్దెనెక్కేందుకు కుట్రలు చేస్తున్నది.

ప్రజాతీర్పుపై అధికార కాంగ్రెస్ కత్తిగట్టింది. అధికారమే పరమావధిగా బరితెగించింది. మున్సిపల్ పీఠాల కోసం అంతులేని దౌర్జన్యాలకు దిగుతున్నది.

## ఈ నెల 26 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



పల్లె వెలుగు

ఈ నెల 26న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఫిబ్రవరి 23వ తేదీన శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అదే సమయంలో మంత్రి శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశపెడతారు. ఈ సారి 10 నుంచి 15 రోజుల పాటు సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది.

## హైదరాబాద్ గోల్ఫ్ ఓపెన్ షురూ




టీ గోల్ఫ్ ఫౌండేషన్, బౌల్డర్‌హిల్స్ గోల్ఫ్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న హైదరాబాద్ గోల్ఫ్ ఓపెన్ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 300 మందికి పైగా గోల్ఫర్లు ఈ టోర్నీలో పోటీపడుతున్నారు.ఇందుకు సంబంధించిన ట్రోఫీని టీ గోల్ఫ్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఎన్ఆర్ఎన్ రెడ్డి, మధుసూదన్‌రావు, పాపిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పేలా చార్మినార్, బుద్ధ విగ్రహం చిత్రాలను ట్రోఫీపై డిజైన్ చేశారు. గురువారం, శుక్రవారం క్వాలిఫయింగ్ రౌండ్లు, శనివారం ఫైనల్ నిర్వహిస్తామని ఎన్ఆర్ఎన్ రెడ్డి పేర్కొన్నారు.

## అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు -ప్రియాంక

హైదరాబాద్, ఫిబ్రవరి 19

రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జీవో నంబర్ 252 ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీచేస్తామని సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సీహెచ్ ప్రియాంక తెలిపారు. ఈ మేరకు బు ధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించామని చెప్పారు. ఱజూతీ.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 9 నుంచి దరఖాస్తులను తీసుకుంటున్నట్టు చెప్పారు.

## మరాఠ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు

సమానత్వం కోసం కృషిచేసిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్.

ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్.



**ఆదోని (పల్లె వెలుగు):** భారత దేశంలో కులాల హద్దులు దాటి అన్ని వర్గాలను కలుపుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప నాయకుడు ,సామాన్య ప్రజలకు మరవలేని మేలు చేసి సామానత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు తన రాజ్యంలో కులమతాల గోడలు బద్దలు కొట్టిన గొప్ప మహారాజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలు, త్యాగాలను స్మరించుకుందాం.

## మత్స్యకారులకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల్లో సామాజిక న్యాయం చేయాలి. కూటమి ప్రభుత్వానికి జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త గ్యాస్ శ్రీనివాసులు డిమాండ్. రాష్ట్రంలోని సాంప్రదాయ మత్స్యకారులకు రాజ్యసభ మరియు ఎమ్మెల్సీ పదవులను కేటాయించి, కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం చేయాలని జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త గ్యాస్ శ్రీనివాసులు కోరారు. గురువారం కర్నూలు నగరం బి.క్యాంప్ సమీపంలోని బీసీ భవన్‌లో సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 30 లక్షల ఓటు బ్యాంకు కలిగిన మత్స్యకారులకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యకారులకు రాజకీయంగా పెద్దపీట వేశారని, బెస్త కార్పొరేషన్‌తో పాటు నాలుగు కార్పొరేషన్ల ఏర్పాటు, మూడు జిల్లా అధ్యక్ష పదవులు, నలుగురికి ఎమ్మెల్సీ, ఒకరికి రాజ్యసభ, మంత్రి పదవితో పాటు పలు నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించారని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మత్స్యకారుల రాజకీయ భవిష్యత్తును గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో ప్రకటించబోయే రాజ్యసభ స్థానాల్లో లేదా గవర్నర్ కోటా కింద భర్తీ చేసే ఎమ్మెల్సీ పదవుల్లో సాంప్రదాయ మత్స్యకారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయంగా వెనుకబడిన తమ సామాజిక వర్గాన్ని ప్రోత్సహించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఉలిందకొండ శ్రీనివాసులు, కన్న, నందకిషోర్, తిరుపాలు, కమల, కళావతి, భాస్కర్, వెంకటేష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి భూమి పూజ



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం మజారా గ్రామపంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురంలో ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..రూ.36 లక్షల అంచనాతో నూతనంగా ఆరోగ్య కేంద్రం నిర్మించనున్నట్లు తెలిపారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఆరోగ్య కేంద్రాన్ని నిర్మిస్తామన్నారు.

## గాజులపల్లెలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని 4-11వ వార్డుల్లో రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. గురువారం టీడీపీ నాయకురాలు శశికళ కొండారెడ్డి భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో మౌళిక వసతులను మెరుగు పరచుకునేందుకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సీసీ రోడ్ల నిర్మాణం పనులు కోసం రూ.30 లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# డోన్ పట్టణంలో 'చాళుక్య గ్రాండ్' హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**పల్లె వెలుగు -డోన్**

డోన్ పట్టణ అభివృద్ధిలో భాగంగా స్థానిక కోర్ట్ రోడ్డులో నూతనంగా నిర్మించిన 'చాళుక్య గ్రాండ్' హోటల్‌ను డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి గారు గురువారం ఘనంగా ప్రారంభించారు. హోటల్ యజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన, రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అభివృద్ధికి చిహ్నం: ఎమ్మెల్యే కోట్ల ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. డోన్ పట్టణం వేగంగా విస్తరిస్తోందని, ఇలాంటి తరుణంలో ఆధునిక వసతులతో కూడిన హోటళ్లు అందుబాటులోకి రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ హోటల్ ఏర్పాటుకు చొరవ తీసుకున్న యజమానులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రసంగంలోని



ముఖ్యాంశాలు: స్థానిక అభివృద్ధి: పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలు పెరగడం వల్ల స్థానికులకు, ప్రయాణికులకు మెరుగైన వసతి లభిస్తుంది. ఉపాధి అవకాశాలు: వ్యాపార రంగంలో ఇలాంటి కొత్త పెట్టుబడులు రావడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. పట్టణ ప్రతిష్ఠ:



నాణ్యమైన సేవలు అందించడం ద్వారా డోన్ పట్టణ గౌరవం మరింత పెరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోటల్ యాజమాన్యం, స్థానిక నాయకులు, వ్యాపార ప్రముఖులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డోన్‌లో ఘనంగా మాలిక్ బాబా ఆరాధన మహోత్సవాలు: బండలాగుడు పోటీలను ప్రారంభించిన గౌతమ్ కుమార్ రెడ్డి

**పల్లె వెలుగు బిడోన్**

డోన్ పట్టణంలో వెలసిన శ్రీ రామ చంద్ర మాలిక్ బాబా వారి 36వ ఆరాధన మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలకు తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో దర్శనం కార్యక్రమంలో భాగంగా గౌతమ్ కుమార్ రెడ్డి ముందుగా మాలిక్ బాబా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. బాబా ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్సాహంగా బండలాగుడు పోటీలు. అనంతరం బాబా వారి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ: తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన ఇటువంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. రైతు బిడ్డలు తమ పశుసంపదను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఇటువంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం గర్వకారణమన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ



నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న యువ నాయకులు ధర్మవరంగౌతమ్ కుమార్ రెడ్డి.

# నెల రోజుల ఎముకలు,కీళ్ళ ఉచిత ఓ.పి. వైద్య సేవలు ప్రారంభం

ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.

రంజాన్ మాసం పురస్కరించుకుని ప్రముఖ ఎముకలు,కీళ్ల నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ వైద్య సేవలు అందిస్తారు.

ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ మహమ్మద్ రఫీ.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని గురువారం నుండి వచ్చే నెల రంజాన్ పండుగ వరకు నెలరోజులపాటు స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న జి.ఎస్.ఆర్. ఆసుపత్రిలో ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య



నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఉచిత ఓపి వైద్య సేవల కార్యక్రమం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస రావు, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరీఫా బాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ శ్రీనివాస రావు,డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మహమ్మద్ రఫీ ఉచిత ఓపి వైద్య సేవలు నెలరోజులపాటు అందించడం ప్రశంసనీయమన్నారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నంద్యాల ఐఎంఏ వైద్యులు ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజలకు విద్యార్థులకు,వైద్య అవగాహన సదస్సులు తరచూ నిర్వహిస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు.


# సచివాలయ జూనియర్ లైన్‌మెన్ ఇంట్లో 'తెల్ల' కార్డు వెలుగులు

ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో రేషన్ కార్డు.. పేదవాడి బువ్వపై కన్ను!

నిబంధనలు సామాన్యులకేనా? పర్యవేక్షణ ఏమైంది?

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తోంది. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం విరుద్ధమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అక్షరాలా వేలల్లో జీతం తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు సైతం 'పేదరికం' ముసుగు వేసుకుని ప్రభుత్వ బియ్యంపై కన్నేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్యాపిలి మండలంలోని జక్కసాని కుంట్ల గ్రామ సచివాలయంలో పెద్ద కుల్లాయప్ప జూనియర్ లైన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు.ఇది ప్రభుత్వ నియంత్రిత సంస్థలో బాధ్యతాయుతమైన, నిర్ణీత వేతనం పొందే పదవి. ఇంతవరకు బానే ఉన్నా, ఆయన కుటుంబం మాత్రం పేదరిక రేఖకు దిగువన ఉన్నట్లు చూపిస్తూ తెల్ల రేషన్ కార్డును కలిగి ఉండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులే.. కానీ కార్డు మాత్రం 'వైట్'! కుల్లాయప్ప జూనియర్ లైన్ మెన్‌గా జీతం పొందుతుండగా, ఆయన భార్య సుభద్రమ్మ బోయవాండ్లపల్లెలో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ సేవల్లో ఉంటూ నెలకు గౌరవప్రదమైన ఆదాయం పొందుతున్నప్పటికీ, తెల్లరేషన్ కార్డు ద్వారా లబ్ధి పొందడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు ఏం చెప్తున్నాయి? ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. తెల్ల రేషన్ కార్డు పొందాలంటే కుటుంబ సభ్యుల్లో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి లేదా పెన్షనర్ అయి ఉండకూడదు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5 లక్షలు, పట్టణాల్లో రూ. 2 లక్షల లోపు ఉండాలి. నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు. ఈ నిబంధనలన్నీ తెలిసినప్పటికీ, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారు కార్డును వదులుకోకపోవడం గమనార్హం. తనిఖీలు ఏవి? పర్యవేక్షణ ఏది?"నిజమైన పేదలకు చిన్న కారణాలతో రేషన్ కార్డులు రాక ఇబ్బంది పడుతుంటే, వేలల్లో జీతాలు తీసుకునే ఉద్యోగుల కుటుంబాలకు కార్డులు ఉండటం దారుణం" అని స్థానికులు ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్థాయిలో అధికారులు తనిఖీలు చేస్తున్నామని చెబుతున్నా, ఇలాంటి అక్రమాలు వెలుగులోకి రావడం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపుతోంది. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, పేదల హక్కులను హరిస్తున్న ఇటువంటి వారిపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, అనర్హమైన కార్డులను తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రేషన్ కార్డులో ఇరువురి ఉద్యోగుల పేర్లు.

# ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో ప్రజల సంతృప్తి పెంపుపై ప్రత్యేక దృష్టి

**స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, ఐగాట్ కర్మయోగి, డాక్యుమెంటేషన్ అప్లోడ్‌పై కలెక్టర్ జిల్లా కలెక్టర్ సమీక్ష.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా అధికారులు సమగ్రంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ పర్సెప్షన్, స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, డాక్యుమెంటేషన్ అప్లోడ్, ఐగాట్ కర్మయోగి, అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖలకు కేటాయించిన పారామీటర్లలో ప్రజల సంతృప్తి శాతం తక్కువగా ఉన్న అంశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని, అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత పాటిస్తూ సమయానికి నాణ్యమైన భోజనం, త్రాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి పారామీటర్‌కు ప్రభుత్వం మార్కులు కేటాయించిన నేపథ్యంలో ఏ అంశంలోనూ నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ ద్వారా అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలోని 12 బీసీ సంక్షేమ వసతి గృహాలు, 9 సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో కేటాయించిన 15 పారామీటర్లలో మెరుగుదల తీసుకువస్తే విద్యార్థుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందని తెలిపారు. వసతిగృహాల్లో మెరుగైన వసతులతో పాటు విద్యార్థులకు సమయానికి వేడి భోజనం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు, 35 ప్రభుత్వ ఆసుపత్రులు, 28 పాఠశాలలు, 41 రేషన్ దుకాణాలు, 13 బస్ స్టేషన్లలో ప్రజల సంతృప్తి తక్కువగా ఉన్నట్లు నివేదికలు వెల్లడించినందున సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్రపై ప్రత్యేక దృష్టి స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల "జీరో లిట్టర్ గవర్నెన్స్" పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కార్యాలయంలో 2026 సంవత్సరానికి సంబంధించి మాసానుసార నినాదాలను బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణాల్లో కంపోస్ట్ పిట్లు త్రవ్వడం, డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయడం, వ్యర్థాలను వినియోగదాయక వస్తువులుగా మార్చే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆత్మకూరు, బనగానపల్లె, నంద్యాల బస్ స్టేషన్ల నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇచ్చి, ఈ-హెల్త్ సేవలపై దృష్టి సారించాలని సూచించారు. రైతు బజార్లలో పరిశుభ్రత పాటిస్తూ కంపోస్ట్ పిట్లు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీల్లో గుంతల రహిత రహదారులు ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ఈనెల 21వ తేదీన స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఐగాట్ కర్మయోగి కోర్సులు, ఈ-డాక్యుమెంటేషన్ అప్ లోడ్ పై చర్యలు తీసుకోండి. ఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్న కోర్సులను ప్రతి ఉద్యోగి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సిఎఫ్ఎంఎస్ ఐడి కలిగిన ప్రతి ఉద్యోగి కనీసం 40 కోర్సులు పూర్తి చేయాలని, లేకపోతే వార్షిక ఇంక్రిమెంట్లను నిలిపివేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. ఈపిటిఎస్‌కు సంబంధించిన ప్రతి దస్త్రాన్ని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల్లో కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో పురోగతి సాధించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పాత రుసుములతోనే ట్రేడ్ లైసెన్స్ చెల్లించండి: మంత్రి టీజీ భరత్

**వ్యాపారస్తులపై పెంచిన ఫీజుల భారం వద్దు.. అధికారులకు కీలక ఆదేశాలు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరంలోని వ్యాపారస్తులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గారు తీపి కబురు అందించారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజుల విషయంలో వ్యాపారస్తులపై అదనపు భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో, పాత రుసుముల ప్రకారమే ఫీజులు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. అమలు నిలిపివేయాలని ఆదేశం: గత పాలకవర్గం నగరంలో ట్రేడ్ లైసెన్స్ రుసుములను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుతానికి అమలు చేయవద్దని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. పెంచిన ధరల ప్రకారం వసూళ్లు చేపట్టవద్దని, పాత ధరలనే కొనసాగించాలని ఆయన సూచించారు. వ్యాపారస్తుల సంక్షేమమే ధ్యేయం: ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "వ్యాపారస్తులపై అనవసరమైన ఆర్థిక భారం పడకూడదన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం. ప్రజలకు, వర్తకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. ఎవరి దగ్గరా బలవంతపు వసూళ్లు చేయకూడదు," అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంత్రి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల నగర వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పెంచిన ఫీజుల భారం నుండి ఉపశమనం కలిగించినందుకు మంత్రి టీజీ భరత్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# బండి ఆత్మకూరులో గ్రామోత్సవం

**ముగిసిన శివరాత్రి ఉత్సవాలు**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 19:-



మహాశివరాత్రి సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. వేలాదిగా భక్తులు సిద్దేశ్వర స్వామిని సందర్శించి పూజలు నిర్వహించి భక్తి పారవశ్యంలో మునిగితేలారు. సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని చేరుకునేందుకు నంద్యాల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఉచిత ప్రయాణం కావడంతో భక్తులు వేల సంఖ్యలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారు. ప్రత్యేకించి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగలా జరిగింది. అయితే భక్తులు మాత్రం దోమలతో అవస్థలు పడాల్సి వచ్చింది. దేవాదాయ శాఖ అధికారులు దోమలను నిర్మూలించే ప్రయత్నంలో ఫాగింగ్ ఏర్పాటు చేసినప్పటికీ పెద్దగా ఫలితం కల్పించలేదు. శివరాత్రి జాగారం నాడు కూడా భక్తులు దోమకాటులకు గురై అవకాశాలు పడ్డారు. పుణ్యక్షేత్రంలో భక్తులు ఎలాంటి అనారోగ్యాలకు పూరి కాకుండా ప్రత్యేకంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జగన్మోహన్ పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా వృషభ రాజ పోటీలను గాడిద పందాలను సైతం నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఓంకారం,విష్ణునంది,శివ నంది, గుండ్ల బ్రహ్మేశ్వరం పుణ్యక్షేత్రాలలో భక్తులకు అన్నదాన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాల అనంతరం బుధవారం ఉత్సవమూర్తులు బండి ఆత్మకూరు కు చేరుకున్నారు. వడ్డెర కులస్తులు ఉత్సవమూర్తుల పల్లకిని ఓంకార పుణ్యక్షేత్రం నుండి కాలి నడకన తీసుకొని వచ్చారు. మేళ తాళాల మధ్య గ్రామానికి వచ్చిన ఉత్సవమూర్తులైన పార్వతీ పరమేశ్వరులకు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి వారి కృపకు పాత్రులయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా సహకరించిన అధికార యంత్రాంగం అందరికీ ఓంకారం దేవాలయ శాఖ ధర్మకర్తల మండలి సభ్యులు ఈవో నాగప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో బేతంచర్ల లో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 19)

భారతీయ జనతా పార్టీ బేతంచర్ల కార్యాలయం నందు హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి మండలాధ్యక్షుడు ఆంజనేయులు టౌన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలోనే ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వాన్ని, పోరాటాన్ని శత్రువులకు తలవంచని నైజాన్ని, వారి పరిపాలన దక్షిత ని, సనాతన ధర్మ పరిరక్షణ కోసం వారు చేసిన యుద్ధాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ ధర్మాల కోసం తమ వంతు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, టౌన్ ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ, మెకానిక్ రమణ, టౌన్ కార్యదర్శులు టైలర్ రాముడు, ఎల్ఐసి శీను, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు శివరామిరెడ్డి ,ధర్మారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు అనిల్ కుమార్ రామాంజనేయులు, బిజెపి నాయకులు ఉపేంద్ర, రామాంజనేయులు, కార్యకర్తలు బ్లడ్ శీను, అజయ్ , ఎల్ఐసి సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జై శివాజీ వీర శివాజీ అంటూ నినాదాలు చేశారు.

# ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**నిర్మాణ పనుల్లో వేగం పెంచండి: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లాలో నిర్దేశించిన గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మున్సిపల్ కమిషనర్లు, డీఎల్‌డివోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉగాది నాటికి 10,178 గృహాలను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లక్ష్య సాధనలో భాగంగా వారపు లక్ష్యాలను నిర్దేశించుకుని సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం 374 గృహాలు పూర్తయ్యాయని తెలిపారు. బేస్‌మెంట్, లెంటల్, రూఫ్ లెవెల్‌లలో ఉన్న గృహాలన్నింటినీ ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 కింద మంజూరైన 2,348 గృహాలలో 584 గృహాలకు గ్రౌండింగ్ పూర్తయ్యిందని, మిగిలిన 1,630 గృహాలకు ఫిబ్రవరి నెలాఖరులోగా శాతం వంద గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. చెంచు కాలనీల్లో పియం జన్మన్ పథకం కింద మంజూరైన 556 గృహాలలో 302 గృహాలు గ్రౌండింగ్ అయ్యాయని, మిగిలిన 254 గృహాలకు కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరైన 26,609 యూనిట్లలో 12,616 పూర్తి కాగా, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న 3,409 యూనిట్లను వేగవంతం చేయాలని, ఇంకా ప్రారంభం కాని 8,679 యూనిట్లకు గ్రౌండింగ్ చేపట్టి మార్చి 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద మంజూరైన 12,715 గృహాలలో 8,112 పూర్తయ్యాయని, మిగిలిన 4,603 గృహాలకు సంబంధించిన ఖాతా వివరాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అధికారి బాధ్యతగా తీసుకుని సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# నిశ్చితార్థం కి హాజరైన ఎంపీపీ. చైర్మన్

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 19):--



బేతంచెర్ల పట్టణానికి చెందిన మల్లు సుబ్బారెడ్డి కుమార్తె హర్షిత & సాయి వర్ధన్ రెడ్డి వీరి వివాహ నిశ్చితార్థం బేతంచెర్ల పట్టణంలోని చౌడేశ్వరి దేవి ఫంక్షన్ హాల్ లో జరిగినది ఈ వివాహ నిశ్చితార్థానికి హాజరైన ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జఎ చలం రెడ్డి, శ్రీశైలం దేవస్థానం కమిటీ మెంబర్ బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి, తవిసికొండ పాపసాని తిరుమలేశ్వర రెడ్డి వివాహ నిశ్చితార్థంని కి హాజరై కాబోయే నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# జెఈఈ మెయిన్స్ లో మెరిసిన బీసి గురుకుల ఎంజేపీ విద్యార్థులు

**అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్ బి. స్రవంతి**

పఠాన్ చెరు,ఫిబ్రవరి 19

పఠాన్ చెరు మండలంలోని చిన్న కంచర్లలో ఉన్నా బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ కు దీటుగా జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించారు.జేఈఈ మెయిన్స్ లో ఎచ్.సాయి ప్రణీత్,( 80.95%) జె. దేనిష్ కార్తీక్,(79.42%)డి. కార్తీక్ (76.66% )2026 జేఈఈ మెయిన్స్ లో మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఎంజేపీ గురుకుల ప్రిన్సిపాల్ బి. స్రవంతి, మాట్లాడుతూ.. కార్పొరేట్ కాలేజీలకు దీటుగా నిష్టాతులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన జరుగుతుందని విద్యార్థుల నిరంతర శ్రమ వల్ల ఇది సాధ్యమైంది అని తెలిపారు. విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే సంవత్సరంలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడు పుస్తకాలు, విద్యా పరంగా ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏటీపీ రేఖాలక్ష్మి, అధ్యాపక బృందంతో కలిసి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు 'వైట్ & వైట్' రాము కన్నుమూత:

**నివాళులర్పించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి**



బద్వేలు ఫిబ్రవరి 19 (పల్లె వెలుగు )

బద్వేలు టౌన్ 9వ వార్డుకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అందరికీ 'వైట్ & వైట్' రాముగా సుపరిచితులైన రాము అనారోగ్యంతో ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త విన్న వెంటనే పార్టీ శ్రేణుల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. పార్థివ దేహానికి ఎమ్మెల్సీ నివాళి రాము మరణవార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి స్వగృహానికి చేరుకున్నారు. రాము పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి రాము చేసిన సేవలు మరువలేనివని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు బద్వేలు మున్సిపాలిటీ వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగసాని గురుమోహన్, జిల్లా కార్యదర్శి తోటా నాగేశ్వర రావు,సముద్రాల వెంకట సుబ్బారావు 9వ వార్డు ఇంచార్జి కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు గుబ్బా వెంకట సుబ్బయ్య 14వ వార్డు ఇంచార్జి సరిటాల మౌలాలి 18వ వార్డు ఇంచార్జి రజనీకాంత్ రాము అంత్యక్రియల్లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు తరలివచ్చారు.?

# కొలిమిగుండ్లలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-

కొలిమిగుండ్ల మండల మేజర్ న్యూస్, కొలిమిగుండ్ల స్థానిక బస్టాండ్ ఆవరణలో మరాఠీ యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క జయంతి సందర్భంగా కొలిమిగుండ్ల ఆర్ఎస్ఎస్, జిల్లా ప్రచార వక్త శ్రీనివాసులు వారి ఆధ్వర్యంలో, హిందువుల ఐక్యతతో శివాజీ మహారాజ్ యొక్క జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొలిమిగుండ్ల సీఐ మద్దినేని రమేష్ బాబు పాల్గొనడం జరిగినది. తర్వాత మద్దినేని రమేష్ బాబు చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది, రమేష్ బాబు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మన దేశానికి చేసినటువంటి సేవను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క ధైర్య సాహసాలను వివరించారు. తదనంతరం అక్కడికి వచ్చిన ఆర్ఎస్ఎస్ సభ్యులకు గ్రామ ప్రజలకు అందరికీ మజ్జిగ పంపిణీ చేయడం జరిగినది. తరువాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ మీదుగా కొలిమిగుండ్ల స్థానిక అయ్యప్ప స్వామి గుడి దగ్గరకు బైక్ ర్యాలీతో ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలతో అయ్యప్ప స్వామి గుడి దగ్గరకు రావడం జరిగినది . స్థానిక అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసినటువంటి సభ ప్రాంగణంలో చత్రపతి శివాజీ గురించి జీవిత విశేషాలు హిందూ ధర్మానికి అతను చేసినటువంటి పోరాటాలు, మొఘల్ సామ్రాజ్యంపై చేసిన యుద్ధ ప్రక్రియలు అన్ని సభలో ప్రసంగించి తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా హిందూ ధర్మా ప్రచార వక్త దాసరి శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, శివ, ప్రభాకర్, వెంకటయ్య, హిందువులంతా పాల్గొనడం జరిగినది.

# వైభవంగా శ్రీ దేవమ్మ దేవి విగ్రహ ఊరేగింపు









**ఆంజనేయ స్వామి కలశం ఊరేగింపు**
**వీరభద్రుడు వేషధారణలు, కోలన్నలు**
**హరే శ్రీనివాస భజన సంకీర్తనలు**
**పల్లకిని మోసిన భక్తులు, ప్రముఖులు**
**భక్తులతో కిక్కిరిసిన గ్రామ పురవీధులు.**

హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 19

ఆదిపరాశక్తి హిందూ సాంప్రదాయంలో అత్యున్నత విశ్వ శక్తి, సమస్త సృష్టికి మూలకారణమైన దేవత. ఈమె పరా బ్రహ్మ స్వరూపిణి, శాక్తేయం ప్రకారం దుర్గా, కాళీ, పార్వతి, సరస్వతి, లక్ష్మి వంటి అనేక రూపాలు ఈమెవే. శూన్యం నుండి ఉద్భవించిన ఆదిమ శక్తిగా, విశ్వం యొక్క సృష్టి, స్థితి, లయలకు అధినేత్రిగా ఈమెను ఆరాధిస్తారు. అలా ఆరాధించే దేవత శ్రీ దేవమ్మ దేవి విషయంలోకి వెళితే మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో గ్రామదేవత శ్రీ దేవమ్మ దేవి నూతన ఆలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీదేవమ్మ దేవి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభోగంగా జరిగింది. ప్రత్యేక అర్చకుడు వసల్లి సురేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో శ్రీ గణపతి పూజ, దుర్గ హోమం చేసి శ్రీ దేవమ్మ దేవి విగ్రహానీ ఆలయ పూజారి ఇంటి దగ్గర నుంచి ఊరేగింపుగా గ్రామ పురవీధుల్లో దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అమ్మవారి విగ్రహంతో పాటు ఆంజనేయ స్వామి కలశాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపులో భాగంగా డొల్లులతో, కలశాలతో, భజనలతో, కోలాటాల నృత్యాలు, వీరభద్రుడి వేషాగారంతో , బాణాసంచారాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఊరేగింపుగా వచ్చిన అమ్మవారికి భక్తులు ఉడినింపి అమ్మవారి ఆశీస్సులను పొందారు. గంగావతి హరే శ్రీనివాస మండల అధ్యక్షుడు సతీష్ రామానుజన్ స్వామి ఆధ్వర్యంలో కోలన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. వీరభద్రుడి వేషాదారులు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం. జలధివాస, క్షీరాధివాస, ధ్యానాదివాస, సయ్యదివాస శ్రీ సయ్యదివాస, శ్రీదేవి దీపోత్సవం, హోమాలు కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా శుక్రవారం మధ్యాహ్నం 12-10 గంటలకు వృషభలగ్న విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి శ్రీ దేవమ్మ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి మహా మంగళహారతి ఇవ్వనున్నట్లు తెలిపారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధిపేదలకు వరం డోన్ ఎమ్మెల్యే కోట్ల

పల్లె వెలుగు -డోన్

ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. మొత్తం రూ. 15,84,215/- (పదిహేను లక్షల ఎనభై నాలుగు వేల రెండు వందల పదిహేను రూపాయల) విలువైన చెక్కులను బాధితుల కుటుంబ సభ్యులకు ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రభుత్వ అత్యవసర ఆరోగ్య సమస్యల కారణంగా వైద్య ఖర్చుల కోసం అప్పులపాలవుతున్న పేద కుటుంబాలను ఆదుకోవడమే ఈ నిధి ప్రధాన



ఉద్దేశ్యం. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన పౌరుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం మరియు




సర్వతోముఖాభివృద్ధే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దస్తగిరి, మత్తు బాబా సాహెబ్, పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల.

# ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్ల ప్రదానం

పల్లె వెలుగు -ప్యాపిలి

ప్యాపిలి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక శిబిరం సర్టిఫికెట్లను గురువారం ఘనంగా పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన పాటి చేతుల మీదుగా విద్యార్థులు ఈ ధృవీకరణ పత్రాలను అందుకున్నారు. సేవా దృక్పథం విద్యార్థికి ఆభరణం: ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ.. గత ఏడాది డిసెంబర్ 21 నుండి 27 వరకు వెంగాళాంపల్లి గ్రామంలో నిర్వహించిన వారం రోజుల ప్రత్యేక శిబిరం విజయవంతమైందని పేర్కొన్నారు. గ్రామస్తుల స్పందన: శిబిరం నిర్వహించిన సమయంలో వాలంటీర్లు చేసిన సేవా కార్యక్రమాలకు వెంగాళాంపల్లి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించిందని కొనియాడారు. ఉజ్వల



భవిష్యత్తు: సామాజిక సేవలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు క్రమశిక్షణ, సేవాభావం అలవడతాయని, ఈ సర్టిఫికెట్లు వారి ఉన్నత చదువులకు మరియు భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. అభినందనలు: క్రమశిక్షణతో క్యాంప్‌ను పూర్తి చేసిన వాలంటీర్లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా



అభినందించారు. పాల్గొన్న ముఖ్యులు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన పాటితో పాటు అధ్యాపక బృందం సభ్యులు వెంకటరమణ, ఓబులేసు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, ముస్తాక్, వన్నూర్, మంజునాథ్, సురేష్ మరియు పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కోట్ల లింగన్న యాదవ్

**భారీ మెజారిటీతో విజయం.. యాదవ మహాసభ నేతల ఘన సన్మానం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా కోట్ల లింగన్న యాదవ్ ఘన విజయం సాధించారు. గురువారం జిల్లా కోర్టు సమీపంలోని క్లబ్ హాలులో అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికల్లో, లింగన్న యాదవ్ తన ప్రత్యర్థులపై భారీ మెజారిటీతో గెలుపొందారు. విజయోత్సాహం: ఎన్నికల ఫలితాల అనంతరం కోట్ల లింగన్న యాదవ్ విజయోత్సాహంతో కార్యకర్తలకు అభివాదం చేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. సంఘం బలోపేతానికి అందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ముందుకు వచ్చి అభినందించిన యాదవ నేతలు: కోట్ల లింగన్న యాదవ్ విజయం పట్ల అఖిల భారత యాదవ మహాసభ నేతలు హర్షం వ్యక్తం చేశారు. అఖిల భారత యాదవ మహాసభ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జే.వి. కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు వి. నాగేశ్వరరావు యాదవ్ ఆయనను కలిసి పూలమాలలు వేసి ఘనంగా అభినందించారు. లింగన్న యాదవ్ నాయకత్వంలో పెన్షనర్ల సంఘం మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుతుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్



సంఘం ప్రతినిధులు, సభ్యులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో అటల్ కమ్యూనిటీ రీచ్ ప్రోగ్రాం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 19:** బండి ఆత్మకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అటల్ కమ్యూనిటీ అవుట్ రీచ్ కమ్యూనిటీ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము పాఠశాల అటల్ సైన్స్ ల్యాబ్ ఇన్చార్ జి అనిత ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూర్జహాన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 10 ప్రాజెక్టులు 50 మంది విద్యార్థులు మూడు రోజులుగా ఇద్దరు మెంటర్స్ కలిసి విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత జనరేషన్లో విద్యార్థులు కొత్త ప్రదర్శనలు చేసి నూతన ఒరవడిని సృష్టించి పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచిపేరు తీసుకోవాలని రావాలని సూచించారు. అటల్ సైన్స్





ప్రదర్శన కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా జూనియర్ కాలేజీ లెక్చరర్ శ్యామల, ఆదర్శ పాఠశాల టీచర్ శేషు ప్రదర్శనలను ఎంపిక చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమొంటోలను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యశోద,సైన్సు ఉపాధ్యాయులు జైనాబి, అటల్ టింకరింగ్ మెంటర్స్ ఫయాజుద్దీన్ రఫీ,హసీనా,సలీం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాజీ సర్కిల్‌లో 'శివ శకం' ఆరంభం: విగ్రహ ప్రతిష్టకు అట్టహాసంగా భూమి పూజ

**జయంతి వేడుకల్లో గర్జించిన శివ నామస్మరణ.. ముఖ్య అతిథిగా టీజీ వెంకటేష్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

చారిత్రక నగరమైన కర్నూలులో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు జనసందోహం మధ్య మిన్నంటాయి. శివాజీ సర్కిల్‌లో హిందూ సామ్రాట్ సనాతన సేవా సమితి ఆధ్వర్యంలో శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమం గురువారం కన్నుల పండువగా సాగింది. ధర్మ రక్షణకు శివాజీ మార్గమే శరణ్యం: టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ భూమి పూజ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ, హైందవ ధర్మ పరిరక్షణ కోసం ఛత్రపతి శివాజీ చేసిన పోరాటం ప్రతి భారతీయుడి రక్తాన్ని





ఉర్రూతలూగిస్తుందని కొనియాడారు. నేటి తరం యువత శివాజీ ధైర్యాన్ని, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కిటకిటలాడిన శివాజీ సర్కిల్: ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్థానిక ప్రజల దశాబ్దాల కల అయిన శివాజీ విగ్రహ ఏర్పాటుకు అడుగులు పడటం హర్షణీయమని వారు పేర్కొన్నారు. కోలాహలంగా సాగిన వేడుక: క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి, 37వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర, మరియు విశ్వహిందూ పరిషత్ సేవా సమితి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు.

# క్రైస్తవ ఆస్తులు ప్రభుత్వ పరిధిలోకి రావు

**-అక్రమాలు ప్రభుత్వ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం**

**-క్రిస్టియన్ భవన్ కు రూపాయి కూడా జగన్ ఖర్చు చేయలేదు**

**-క్రిస్టియన్ భవన్ ను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం**

**-అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి. ఫిబ్రవరి 19 (పల్లె వెలుగు ):** రాష్ట్రంలో క్రైస్తవ ఆస్తులు ప్రభుత్వ పరిధిలోకి రావని, అయితే ఆక్రమణలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ప్రభుత్వ దృష్టికి తెస్తే, అమలులో ఉన్న చట్టాలమేరకు జిల్లా కలెక్టరు, ఇతర సంబంధిత అధికారులతో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు. క్రైస్తవ సంస్థల నుండి వ్యతిరేకత వచ్చిన



తర్వాత క్రైస్తవ ఆస్తులపై ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. జెరూసలేం యాత్రకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇస్తూ ఇజ్రాయిల్ లో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ఇక్కడి నుండి అక్కడికి యాత్రికులను పంపే పరిస్థితి ప్రస్తుతం లేదన్నారు. క్రిస్టియన్ భవన్ నిర్మాణం కోసం గత టిడిపి ప్రభుత్వ హయాంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి, రూ.20 కోట్లు నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు.2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ క్రిస్టియన్ భవన నిర్మాణం కోసం ఒక్క రూపాయి కూడా ఐదేళ్లలో ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. తానేమో క్రిస్టియన్ అని జగన్ చెప్పుకుంటాడని.. నాకైతే తెలియదు గానీ జగన్ క్రిస్టియన్ కాదేమో ననుకుంటున్నానని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరులో క్రిస్టియన్ భవన్, కడపలో హజ్ హౌస్ ల నిర్మాణం చేపడితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని పూర్తి చేసే బాధ్యత విస్మరించాడని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. 2014-2019 లో చర్చిలకు రూ. 90 కోట్లు ఇవ్వడం జరిగిందని,అయితే 2019 -2024 లో కేవలం రూ. 4.12 కోట్లు జగన్ ఇచ్చారన్నారు. దీన్ని బట్టి క్రైస్తవుల పట్ల ఎవరికి అభిమానం ఉందో స్పష్టం అవుతుందని మంత్రి అన్నారు. మన ప్రభుత్వం- మన బాధ్యతగా భావించి క్రిస్టియన్ భవన్ నిర్మాణం పూర్తికి కట్టుబడి ఉందని, పూర్తి చేస్తామని మంత్రి ఫరూక్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో పేర్కొన్నారు.

# హిందూపురం పట్టుకు అంతర్జాతీయ గుర్తింపునకు కృషి

**-ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

**ఫిబ్రవరి 19 (పల్లె వెలుగు ):** హిందూపురంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న పట్టు పరిశ్రమకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తామని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం హిందూపురం నియోజకవర్గంలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. లేపాక్షి మండలం మానేంపల్లి నుంచి గౌరిగానపల్లి వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న నూతన బిటి రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. నాగేపల్లి, కొత్తపల్లి, కోడిపల్లి గ్రామాలకు రూ.3.5 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. పులిమితి చెరువును హంద్రీనీవా జలాలతో నింపిన సందర్భంగా జలహారతి ఇచ్చారు. హిందూపురం పట్టణంలో రూ.ఎనిమిది కోట్లతో నిర్మాణం చేస్తున్న



పట్టుగూళ్ల మార్కెట్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కిరికెరలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. బాలంపల్లి మోడల్ స్కూల్‌లో రూ.1.25 కోట్లతో నిర్మించిన హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ముద్దిరెడ్డిపల్లి 38వ వార్డులో రూ.పది లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పర్యటనలో భాగంగా హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బాలకృష్ణ మాట్లాడారు. పట్టు ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ తీసుకువచ్చి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో స్థానం కల్పించే దిశగా తాను కృషి చేస్తానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రైతులకు నీటి సదుపాయాలు, పట్టణంలో మార్కెట్ యార్డుల ఆధునీకరణ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఇన్సెంటివ్ మంజూరుపై ఎమ్మెల్యేకు పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకటారామిరెడ్డి, రీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు ముస్తఫా వినతిపత్రం అందించారు. సెంట్రల్ సిల్క్ బోర్డు జాయింట్ సెక్రటరీ నరేష్, పట్టు పరిశ్రమ శాఖ అదనపు డైరెక్టర్ అరుణ కుమారి, వివిధ శాఖల అధికారులు బాలకృష్ణను సన్మానించారు.

# ప్యాపిలి పట్టణానికి సరికొత్త వెలుగులు: 30 లక్షలతో బటర్ ఫ్లై లైట్ల ప్రారంభం





**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి పట్టణం సుందరీకరణలో భాగంగా ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన అత్యాధునిక బటర్ ఫ్లై లైట్లను డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి వైభవంగా ప్రారంభించారు.గురువారం సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో పంచాయతీ పరిధిలో ఈ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, స్విచ్ ఆన్ చేయడం ద్వారా లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారి మొత్తం విద్యుత్ కాంతులతో జిగేల్మంది. ప్యాపిలిని ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అందులో భాగంగానే ఈ 30 లక్షల నిధులతో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా అందమైన బటర్ ఫ్లై లైట్లను ఏర్పాటు చేశాం.రాత్రి వేళల్లో ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలను నివారించేందుకు ఈ వెలుతురు ఎంతో ఉపయోగపడుతుందనిరాబోయే రోజుల్లో డోన్ నియోజకవర్గవ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తాం. "ప్రజల కనీస అవసరాలను తీర్చడంతో పాటు, పట్టణాలను ఆధునీకరించడం మా బాధ్యత. ప్యాపిలి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, టి శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, ఖాజాపీర, బత్తుల రమేష్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, మెట్టుపల్లె సుదర్శన్, కొంగనపల్లె మధు, రామ్మోహన్, ప్రసాద్ రెడ్డి,నాగేంద్ర, రామకృష్ణ,వెంకటేష్, రమేష్,రాము, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.?

# కూటమితోనే అభివృద్ధి సాధ్యం



**ఆదోని (పల్లె వెలుగు):** రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్.గ్రామాల అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నెట్టేకల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ అన్నారు. గురువారం ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో 15 లక్షలతో నూతన సిసిరోడ్డు ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో జరగలేదని కూటమి రాకతో ఇప్పటికే గ్రామాల రూపురేఖలు మారాయని, రాబోయే కాలంలో కూడా మరిన్ని రోడ్లు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాకసింగ్, రవీంద్ర సింగ్, పాలాక్షి రెడ్డి, భీమన్న, లోకేష్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై త్వరలో భేటి



**(పల్లె వెలుగు):** రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు త్వరలో సమావేశం నిర్వహిస్తామని ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఏసి ఆధ్వర్యాన నాయకులు వెలగపూడి సచివాలయంలో మంత్రిని కలిసి గురువారం వినతిపత్రం అందించారు. విఆర్ఎవి ఆర్.ఓ, విలేజ్ సర్వేయర్స్, ఆఫీస్ సబార్డినేట్స్, తహశీల్దార్, వివిధ స్థాయి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన వెంటనే అసోసియేషన్ జెఏసి నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఏసి చైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు. సెక్రటరీ జనరల్ బి. మధుబాబు, కన్వీనర్ బి. సుగుణమ్మ, కో చైర్మన్ ఎన్. పెద్దన్న, ట్రెజరర్ డి. చంద్రమౌళి, వైస్ చైర్మన్లు, బాలాజీ రెడ్డి, ఎం బాపూజి, మనోజ్, ఎన్ నాగేషం, జాయింట్ సెక్రటరీలు, అనూష, హరీష్, వీరభద్రరావు, హనుమంతు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర సర్వేయర్ల అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహేష్ నాయుడు, జాయింట్ సెక్రెటరీ సల్మా, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

పల్లె వెలుగు


# ఏపీ ఎన్నికల్లో 'అర్ధరాత్రి మాయాజాలం'

పోరుమామిళ్ల ఫిబ్రవరి 19 (పల్లె వెలుగు)



గణాంకాలతో సహా బయటపెట్టిన మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం కూనీ.అయిందని చెప్పడానికి ఇవే కారణాలు అని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సంఘం అధికారిక గణాంకాలలో జరిగిపోయిన నిజాలు. అర్ధరాత్రి మెరుపు వేగంతో పోలింగ్ వెనుక మాయాజాలం. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి రెండు గంటల వరకు మధ్య 51-83 లక్షల ఓట్లు జరిగాయని. ఒక్కో నియోజకవర్గంలో 29వేల కు పైగా ఓట్లు కలిశాయి అని. అద్భుతమైన ఫలితాలకు ఇదే కారణం అని . ప్రముఖ పరిశోధనాత్మక వెబ్సైట్" ద వైర్"విశ్లేషత్మక కథనం బయటపెట్టారు. మొదటినుండి ఈ ఎన్నికలపై. పార్టీలు. ప్రజలు. మేధావులు. అందరూ. అనుమానాలు వ్యక్తమౌతూ ఉన్నాయి. ఇప్పుడు ఆధారాలతో సహా బయట పెట్టడం జరిగింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు.68-04 శాతం. సాయంత్రం ఐదు గంటల నుంచి 8 గంటల వరకు.68-12 శాతం. రాత్రి 8 గంటల నుండి రాత్రి 11-45 నిమిషాల వరకు 76-50 శాతం. రాత్రి 11 గంటల 45 నిమిషాలు నుండి రాత్రి రెండు గంటల వరకు.81-79 శాతం. పోలు కావడం జరిగింది.. ఏ సమయంలో పడ్డాయి. సాయంత్రం 5 గంట ల నుండి 8 గంటల వరకు.33-064 శాతం. రాత్రి 8 గంటల నుండి 11:45 వరకు.34 -63 శాతం .రాత్రి 2 గంటల వరకు17.19 శాతం. పడ్డాయి. అర్ధరాత్రి తరువాత 17.19 లక్షల ఓట్లు ఎలా వచ్చాయి. ఈ.సీ .చెప్పిన ప్రకారం 17.19 482 మంది .రెండు బావు గంటల్లో ఓట్లు వేశారంటే ఒక్కొక్కరు 16.5 సెకండ్లలో నే . లోక్ సభ. అసెంబ్లీలకు రెండు ఓట్లు వేసి ఉంటారని అనుకోవాలి .మరి పోలింగ్ బూతుల్లో నిర్వహించవలసిన పనులన్నీ. ఆ 16.5 సెకండ్ లోనే పూర్తి చేశారా. అది సాధ్యమయ్యే పనేనా.? ఇది మోసపూరితంగా కనిపించడం లేదా? పోలింగ్ బూత్ లో ప్రతి ఒక ఓటరు కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. ఓటర్ల జాబితాలో పేరు ధ్రువీకరించుకోవాలి సంతకం చేయాలి . వేళ్ళపై ఇంకు వేయించుకోవాలి. ప్రతి ఓటు తర్వాత వి వి ప్యా టు.స్లిప్ రావడానికి ఒక కంపార్ట్మెంట్లో 7 సెకండ్లు పడుతుంది. అంటే మొత్తం 14 సెకండ్లు పడుతుంది. ఈ ప్రక్రియను పరిగణ లోకి తీసుకుంటే. కేవలం రెండు గంటలు 15 నిమిషాల్లో. 17.19.482 నమోదవడం అసాధ్యం. ఈయ సాధారణ విషయాలన్నీ ఎలా సాధ్యమయ్యేలా చేశారో ఎన్నికల సంఘం. మాత్రమే చెప్పాలి. ప్రజల్లో ఉన్న అనుమానాలకు. ఇలా ఎలక్షన్లను నడిపితే ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడుంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం.ఇప్పుడు ఆధారాలతో సహా ప్రచురించిన. పరకాల ప్రభాకర్ .గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు సలహాదారునిగా పనిచేయడం జరిగింది. ఇప్పుడు ఆయనే రుజువులతో సహా చెప్పడంతో. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొని దోషులను కఠినంగా శిక్షపడేలా చేసి. మళ్లీ ఎలక్షన్లలో నిర్వహించాలని. ఇప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ గౌరవం . పెరుగుతుందని. రాష్ట్రంలోని అన్ని బూతుల్లో ఆరు నుంచి ఏడు గంటల వరకే ఓటర్స్ పాల్గొన్నారు అని. దీన్ని బట్టి చూస్తే అర్ధరాత్రి రెండు గంటల వరకు పోలింగ్ జరిగిందని చెప్పడం అవాస్తమని. వి.వి.ఎం ల ద్వారా ఏమైనా చేయొచ్చు అనేది ఇప్పుడు స్పష్టంగా అర్థం అవుతున్నది. ప్రపంచంలోనే అమెరికా. యూరప్ దేశాలు. రష్యా జపాన్.అన్ని దేశాల్లో బ్యాలెట్ పేపర్ పై ఎన్నికలు నడుపుతూ ఉంటే మనదేశంలో వి.వి.ఎం. ద్వారా ఓట్లు నడపడం వల్ల ఇలా చేయొచ్చు అనేది ఇప్పుడు స్పష్టమవుతున్నది. ప్రజాస్వామ్యం నవ్వుల పాలు కావడం జరుగుతుందని ప్రజలు తిరుగుబాటు చేసే అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు.

# సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటుదాం

శ్రీరాముని పరిపాలన దేశానికే ఆదర్శం

వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్



ఆదోని (పల్లె వెలుగు):

దేవనకొండ మండల పరిధిలోని కరివేములలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామ దేవాలయ నిర్మాణానికి వైకాపా రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి 10 వేలు రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ప్రపంచానికి తెలపాలని శ్రీరామరాజ్యాన్ని మళ్లీ ఏర్పాటు చేసుకోవాలని సీతారాములు జీవితం మన దేశానికి ఆదర్శమని అలాంటి ఆదర్శ దంపతుల దేవాలయం నిర్మించడం ఎంతో సంతోషకరమని గ్రామ గ్రామాన సీతారాముల దేవాలయాలు ఉండాలని రామాయణం చదివితే తప్ప వారి జీవిత సత్యాలను వారి లక్ష్యాలను ప్రజలకు తెలుస్తుందని, ఆ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మొలగవల్లిలో ఘనంగా భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస190వ జయంతి వేడుకలు







హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 19

భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస 190వ జయంతిని మొలగవల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు గ్రామ పెద్దలు, దాతల సహకారంతో కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు చిప్పగిరి మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ జూటూరు మారయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, రామకృష్ణ పరమహంస బోధించిన జీవన సత్యాలు, ఆధ్యాత్మిక విలువలను విద్యార్థులు, యువతకు వివరించారు. అనంతరం రాష్ట్రస్థాయి భజన పోటీలో ప్రథమ బహుమతిగా రూ. 30,000 నగదును ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు పీఠాధిపతులు, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ మోహన్ రాజ్, డాక్టర్ ఈరన్న (ఎంబిబిఎస్)మండల కో-కన్వీనర్ వీరేష్, ఎంపీటీసీలు, గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ మరియు ఎంపీపీ స్కూల్ మరియు శ్రీకృష్ణదేవరాయ స్కూల్ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించడం జరిగింది. భక్తి, సేవా భావంతో సాగిన ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హోమం



ఆలయ నిర్మాణ దాత హనుమంత రెడ్డి

పూజలో పాల్గొన్న దాత కుటుంబ సభ్యులు





హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 19

మనస్సుని జయించినవాడు, గాలి వేగంతో పయనించేవాడు, పంచేంద్రియాలను తన అధీనంలో ఉంచుకున్నవాడు,గొప్ప తెలివిగలిగినవాడు, వానరులలో ముఖ్యుడు, శ్రీ రామచంద్రునకు దూత అయిన హనుమంతునికి ప్రణామం గజ్జహల్లి గ్రామ ప్రజలు చేస్తున్నారు. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ మహోత్సవం లో భాగంగా గురువారం ఉదయం 9-00 గంటలకు విష్ణు సహస్రనామ మన్యు సూక్తహోమం నవగ్రహ పూజ, నీరదేవతాహోమం మహామంగళహారతి, సాయంకాలం క్షేత్ర పాలకహోమం ధాన్యాదివాస హోమం మహామంగళహారతి ఇచ్చినట్లు ఆలయ నిర్మాణ దాత హనుమంత రెడ్డి, మాజీ జెడ్పిటిసి తిమ్మారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేవాలయం వారి తండ్రి విరూపాక్ష రెడ్డి సతీమణులు సుమిత్రమ్మ, నాగలక్ష్మి జ్ఞాపకార్థం, తిమ్మన్న గౌడ్ కుమార్తె శంకరమ్మ జీర్ణోద్ధరణ చేసినట్లు తెలిపారు. హోమం పూజలో ఆలయ నిర్మాణ దాత హనుమంత రెడ్డి కుమారుడు సాయికిరణ్, కోడలు, కుటుంబ సభ్యులు పాల్గొనారు. శుక్రవారం ఉదయం దర్పణ దృష్టి దేవతలకు కుంభాభిషేకం ప్రాణప్రతిష్ఠ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ముహూర్తం సమయం 11-21 నివలకు తదనంతరం కుష్మాండబలి. మహానైవేద్యము, మహా మంగళహారతి ఇత్యాతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు.

# గూడూరు ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసింది

గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 19




రెండేళ్లయిన గూడూరు నగరభివృద్ధిని విస్మరించిన కూటమి ప్రభుత్వం,(సిపిఎం). కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా గూడూరు నగర అభివృద్ధి కి ఏమి చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ విమర్శించారు, గూడూరులో పాత్రికేయుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి,నారాయణమాట్లాడుతూ. గత ప్రభుత్వం గూడూరు నగర పంచాయతీ ని అభివృద్ధి చెయ్యకపోవడంతో గూడూరు ప్రజలు ఓట్లు వేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా గూడూరు నగర పంచాయతీ అభివృద్ధికి చేసింది ఏమి లేదని, పన్నుల వసూలు మాత్రం ప్రజల దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తున్నారు తప్ప గూడూరు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని, గూడూరు పట్టణంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నదని, ఇప్పటికే కొన్ని వార్డులలో వారం రోజులైనా కూడా కొళాయిలకు నీళ్లు రావడంలేదని, వేసవికాలం వస్తున్నదని ఈ తాగునీటి సమస్య ఇంకా తీవ్రతరం అవుతుందని, గూడూరు పట్టణానికి నాలుగు దిక్కులుగా నాలుగు స్తంభాలు ఉన్నట్లు నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయని గత ప్రభుత్వం 54 కోట్లతో ప్రారంభించి ట్యాంకుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని, కూటమి ప్రభుత్వం పాలకులు కనీసం ఆ ట్యాంకుల గురించి మాట్లాడడం లేదని, ట్యాంకుల నిర్మాణం పూర్తయితే పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని , అదేవిధంగా మునగాల రోడ్డులో ఉన్న డంపు యార్డ్ వల్ల వచ్చే దుర్వాసనతో ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారని, ఆ డంపు యార్డ్ ను ఊరికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటుచేసి ప్రజలను అనారోగ్యాలకు గురికాకుండా కాపాడాలని సిపిఎం పార్టీగా అనేక దఫాలుగా పాలకులకు అధికారులకు విన్నవించుకున్న పెడచెవిన పెడుతున్నారని, ఈ ప్రాంతంలో ఉండే ఇసుకను తవ్వుకుని కాంట్రాక్టర్ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నాడని ఆ ఇసుక లారీల వల్ల గూడూరు పట్టణంలో ట్రాఫిక్ జామ్ ఎక్కువైందని, ఆ ఇసుక కాంట్రాక్టర్ నుండి గూడూరు అభివృద్ధి కొరకు నిధులు రాబట్టుకోనీ అభివృద్ధి చేయాలని, గూడూరు పట్టణంలో పేద రైతులు వ్యవసాయ కూలీల అధిక సంఖ్యలో ఉన్నారని నగర పంచాయతీ చేశాక గూడూరు పట్టణానికి ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడంతో గూడూరు పట్టణంలో ఉన్న పేద ప్రజలకు వేసవి కాలంలో ఉపాధి లేకుండా పోయిందని, వేసవిలో ఉపాధి లేక వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందని, వలసల నివారణకి గూడూరు పట్టణంలో ఏవైనా పరిశ్రమలు ఉన్నాయా అంటే ఒక్క పరిశ్రమ లేదని,గూడూరు పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్ లేదని ఉన్న ఒక్క ప్రాథమిక వైద్యశాల కేవలం జ్వరాలకు మాత్రమే ఉన్నదని ఆ వైద్యశాలను 50 పడకులకు అభివృద్ధి చేయాలని, గూడూరు పట్టణాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని, ఆ విధంగా గూడూరు అభివృద్ధి గురించి కూటమి ప్రభుత్వం ఆలోచించడం లేదని, ఓట్లు వేయించుకొని , ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మరియు అధికారులు గూడూరు పట్టణ అభివృద్ధికి కృషి చేయకపోతే సిపిఎం పార్టీగా క్షేత్రస్థాయిలో ప్రజలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు,అదేవిధంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్ మాట్లాడుతూ. గూడూరు ప్రజలంటే గత ప్రభుత్వం ప్రస్తుత కూటమి ప్రభుత్వాలకు ఎందుకు అంత వివక్షతో అర్థం కావడం లేదని, గూడూరు ప్రజలు మనుషులు కారా అని,వారు ఓట్లు వేయలేదా అని, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ తప్పులను చూపిస్తూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరు ను అభివృద్ధి చేస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని నేడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గూడూరు అభివృద్ధి గురించి కూటమి ప్రభుత్వ పాలకులు నోరు మెదపడం లేదని, గూడూరు పట్టణ ప్రజలకు తాగడానికి గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వలేకపోతున్నారని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పాలకులు అధికారులు గూడూరు పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించి గూడూరు పట్టణ అభివృద్ధికి కృషి చేయకపోతే సిపిఎం పార్టీగా గడపగడపకు తిరిగి ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు,కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు దానమన్న, రామాంజనేయులు, రంగన్న తదితరులు పాల్గొన్నారు,

# అన్నదాత సుఖీభవ కౌలు రైతులందరికి 20వేలు జామచేయాలి

కౌలురైతుల రక్షణకోసం భూ అదికృత చట్టం తీసుకరావాలి
ఆర్. బి. ఐగైడలైన్స్ ప్రకారం ఎలాంటి సెరతీలులేకుండా 2లక్షలు రూపాయలు పంటరుణం ఇవ్వాలి.
కౌలురైతు సంఘశీ, రైతు సంఘండిమాండ్

పల్లె వెలుగు బేతంచెర్ల (ఫిబ్రవరి 19):- ఎపి. కౌలు రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో, ఈ నెల 23,24 తేదీలలో జిల్లా కలెక్టరెట్ వద్ద జరిగే 30 గంటల దీక్షలలో పాల్గొని జయప్రదం చేయండని, ఎపి.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు రైతు, కౌలు రైతులకు పిలుపునిచ్చారు. బేతంచెర్ల పట్టణంలో గల సీఐటీయు కార్యాలయంలో గురువారం ఎపి.రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి అధ్యక్ష కార్య దర్శులు సిహెచ్. మద్దిలేటీ స్వామి, పి. రామమోహన్, రైతుల, కౌలు రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో ప్రతి ఏటా సాగు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయని




అన్నారు.మన జిల్లాలో ఎక్కువ శాతం మంది కౌలు రైతులు పంటలు సాగుచేస్తున్నారు. సొంత భూమి లేకున్నా, కౌలుకు తీసుకున్న భూమిని, వ్యవసాయం చేసే కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్న దాత సుఖీభవ పథకంలో సాగు ఖర్చులకు 20 వేల రూపాయలు సహాయాన్ని అందిస్తామని ఎన్నికల సందర్బంగా ప్రకటించింది కానీ, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలతో పాటు,ప్రభుత్వ పథకాలు ఏవియూ అందటం లేదు.ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టితో రైతులు, కౌలు రైతులు బాగా నష్ట పోతున్నారు. అప్పుల పాలవుతున్నారు. ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. అయినా ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకొనుట లేదు. ఎన్నికల వేళ మా ప్రభుత్వం- రైతు ప్రభుత్వం- రైతు సంక్షేమమే- మా ప్రభుత్వ లక్ష్యం అని రైతులను నమ్మిస్తారు.ఓట్లు వేయించు కుంటారు అధికారం చే జిక్కించుకున్న తర్వాత రైతుల కు ఇచ్చిన మాట మరుస్తారు అన్నారు. కౌలు రైతుల చట్టంలో మార్పులు చేసి, భూ యజమాని అనుమతితో కౌలు కార్డు ఇవ్వడం కాకుండా,అధికారులు పరిశీలించి, ప్రతి కౌలు రైతుకు కౌలు కార్డులు ఇవ్వాలి.కౌలు రైతుకు పెట్టుబడి సాయంతో పాటు, పంట నష్ట పరిహారం, పంటల భీమా పరిహారం ఇవ్వాలని, 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు ఇవ్వాలని, రైతు, కౌలు రైతుల పై ఉన్న అన్ని రకాల అప్పులను రద్దు చేసి,వారిని ఆదుకోవాలని తెలిపారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించి దాదాపు 2 సంవత్సరాలు గడిచినా కూడా, రైతు కౌలు రైతులకు ప్రకటించిన హామీలు అమలు చేయ లేనందు వల్ల, ఈ నెల 23-24 తేదీలలో కలెక్టరెట్ వద్ద జరిగే 30 గంటల నిరవధిక దీక్షలో కౌలు రైతు లందరూ పాల్గొని, కౌలు రైతుల డిమాండ్లను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో కాడేద్దు మృతి

-రైతుకు రూ. 80 వేల రూపాయల నష్టం
-ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి



మొగుళ్ళపల్లి పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి19 జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన మంద రాజేందర్ అనే రైతు కాడేద్దు విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. బాధిత రైతు, గ్రామస్తుల కథనం ప్రకారం మంద రాజేందర్ అనే రైతు తన కాడేద్దును ఎడ్ల కొట్టంలో కట్టివేశాడు. దీంతో గురువారం ఉదయం సుమారుగా 5 గంటల సమయంలో తన కొట్టంలో అమర్చిన ఫ్యాన్ విద్యుత్ వైర్లు తెగిపోవడంతో..ఆ వైర్లు కాడేద్దుకు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే ఆకాడేద్దు మృతి చెందినట్లు వారు తెలిపారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన కాడేద్దుతో ఆ రైతుకు రూ. 80 వేల రూపాయల నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆ రైతును ఆదుకునేలా కృషి చేయాలని గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాడేద్దు మృతి చెందగా పశు వైద్యాధికారి డాక్టర్ గుత్తికొండ రాకేష్ శర్మ సంఘటన స్థలానికి చేరుకొని, కాడేద్దు మృతి చెందిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# పర్యావరణ హితం- ఆ ఉపాధ్యాయుడి అభిమతం

ఆకర్షనీయంగా రూపుదిద్దుకుంటున్న బడితోట
మండల విద్యాశాఖ అధికారులచే ప్రశంసలు

శ్రీ అవధూత కాశినాయన ఫిబ్రవరి 19 (పల్లె వెలుగు) ఆ బడిలో అడుగు పెట్టగానే ఒక చిన్న ఉద్యానవనంలోకి వచ్చిన అనుభూతి కలుగుతుంది. చుట్టూ పచ్చని చెట్లు, వరుసలుగా పెరుగుతున్న కూరగాయలు, రంగురంగుల పూల మొక్కలుండ ఇవన్నీ కలిసి ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. పసి మనసులను ఇట్టే ఆకట్టుకొని, బడికి రావాలనే ఉత్సాహాన్ని విద్యార్థుల్లో నింపుతున్నాయి. అదే కాశినాయన మండలం బాలాయపల్లి పాఠశాల. ఇక్కడ ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుడు ఖాసీంవల్లి తన బోధనతోనే కాదు, తన కార్యాచరణతోనూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థుల్లో జ్ఞాన విత్తనాలు నాటడమే కాకుండా, ప్రకృతి పట్ల ప్రేమను పెంచడం తన బాధ్యతగా భావించారు. "పర్యావరణ పరిరక్షణ అనేది పుస్తకాలలో చెప్పే పాఠం మాత్రమే కాదు, జీవన విధానంగా మారాలి" అనే భావనతో ఆయన ముందడుగు వేశారు. బడిలో విధులు చేపట్టిన వెంటనే ప్రాంగణాన్ని శుభ్రం చేయించి, విద్యాధికారుల సూచనల మేరకు కొంత స్థలాన్ని బడితోట కోసం కేటాయించారు. గ్రామస్థుల సహకారంతో అక్కడ సేంద్రియ పద్ధతుల్లో ఒక బడి





తోటను ఏర్పాటు చేశారు. ఈ తోటలో మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే ఆకుకూరలు, బెండకాయ, చిక్కుడు, టమోటా, బీరకాయ, కొత్తిమీరతో పాటు పూల మొక్కలను కూడా సాగు చేస్తున్నారు. రసాయన ఎరువులకు దూరంగా, సహజ ఎరువులతో సాగు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని కాపాడుకోవడం కూడా ముఖ్యమని ఖాసీంవల్లి భావిస్తున్నారు. "ఈరోజు ఒక మొక్కను కాపాడితే రేపటి తరానికి ఒక శ్వాసను అందించినట్లే" అనే ఆలోచనతో ఆయన ప్రతి విద్యార్థిలో ప్రకృతి పట్ల బాధ్యతను నాటుతున్నారు. ఈ కృషిని గమనించిన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ షఫీ, నిర్మల హర్షం వ్యక్తం చేశారు. బడితోట ఓ ప్రయోగశాలగా. ఈ బడితోట ఇప్పుడు ఒక ప్రయోగశాలలా మారింది. ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కాకుండా, సాగు విధానాలను ప్రత్యక్షంగా విద్యార్థులకు చూపించే అవకాశం లభించింది. విత్తనం వేయడం నుంచి మొక్క ఎదగడం వరకు ప్రతిదీ విద్యార్థులు తమ కళ్లముందే చూస్తున్నారు. ఫలితంగా శ్రమ పట్ల గౌరవం పెరుగుతోంది. చిన్న వయసులోనే వ్యవసాయం విలువను, ప్రకృతి అవసరాన్ని అర్థం చేసుకునే అవగాహన కలుగుతోంది. పర్యావరణం మనకు ఇచ్చిన వరం. దానిని కాపాడుకోవడం మన ధర్మం. బాలాయపల్లి బడిలో జరుగుతున్న ఈ ప్రయత్నం ఒక చిన్న అడుగులా కనిపించినా, భవిష్యత్ తరాల ఆరోగ్యానికి ఇది వేసిన బలమైన పునాది. విద్యతో పాటు పర్యావరణ సంరక్షణను మిళితం చేస్తూ, ఖాసీంవల్లి చూపుతున్న మార్గం ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కల్వల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



కేసముద్రం, ఫిబ్రవరి 19 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కల్వలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ఎంఈఓగా సంకెపల్లి హిత్విక, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా కడారి మేఘనలు వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అత్యుత్తమైనదని, ప్రతి వృత్తిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని, భావి భారత పౌరులైన విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి వివిధ రంగాల్లో స్థిరపడి, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గోపి, స్వరూప, హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణ, దీప, శెహనాబి తదితరులు పాల్గొన్నారు.?

# లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ముందుగా అహోబిలంలో మాక్ డ్రిల్







ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి19, పల్లె వెలుగు పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరగనున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆళ్లగడ్డ సబ్-డివిజన్ పోలీసులు, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య విభాగాలు, ఆలయ సిబ్బంది, భక్తులతో సమగ్ర అత్యవసర సంసిద్ధత, సామర్థ్య నిర్మాణ సెషన్‌ను గురువారం నిర్వహించారు. ముందుగా అగ్ని ప్రమాదాలు, తొక్కిసలాట పరిస్థితులు, వ్యక్తిగత భద్రత ముప్పులు వంటి వివిధ అత్యవసర పరిస్థితులను అనుకరించారు. ఏదైనా ఊహించని సంఘటన సమయంలో సమన్వయంతో, సమర్థవంతమైన ప్రతిస్పందనను నిర్ధారించడానికి ప్రతి విభాగం యొక్క పాత్రలు, బాధ్యతలను స్పష్టంగా వివరించారు. అప్రమత్తత, సంసిద్ధత, అంతర్-విభాగ సమన్వయం, వేగవంతమైన ప్రతిస్పందన విధానాలపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడిందనీ, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు ప్రాధాన్యత రిస్క్ ప్రోటోకాల్‌లను హైలైట్ చేశారు. వైద్య బృందాలు ప్రథమ చికిత్స విధానాలను ప్రదర్శించారు. అలాగే ప్రాణాలను కాపాడటానికి బాధితులకు తక్షణ చికిత్స కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడానికి ఏర్పాట్లు వివరించారు.అహోబిలం బ్రహ్మోత్సవాలకు ముందస్తు సంసిద్ధతను నిర్ధారిస్తూ, ఆళ్లగడ్డ సబ్-డివిజన్ బృందం మాక్ డ్రిల్‌లో భాగంగా రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించారు. విపత్తు నిర్వహణ సామర్థ్యాలను బలోపేతం చేయడం, అహోబిలం ఆలయాన్ని సందర్శించే భక్తుల భద్రతే మాక్ డ్రిల్ యొక్క లక్ష్యం డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్ లో ఆళ్లగడ్డ ఎం ఆర్ ఒ జ్యోతి రత్న కుమారి, ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ బి. వి. రమణ , ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ ఎమ్ యుగంధర్ ,ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ఎస్ ఐ లు, హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

వెల్దండ ఫిబ్రవరి 19 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక: నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తాసిల్దార్ భీష్వ కార్తీక్, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లు కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం



పాఠశాను సందర్శించిన ఆయన విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. భోజన నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ అలీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, నాయకులు ముదిగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం నేరం

ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు.



కేసముద్రం, ఫిబ్రవరి 19

సమాజంలో గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ వాటి బారిన పడకుండా ఉండాలని గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి అన్నారు. గురువారం కల్వల మోడల్ స్కూల్/ కళాశాలలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల దుర్వినియోగంపై ఎక్సైజ్ సిఐ.బిక్షపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను సిఐ వివరించారు. విద్యార్థులు ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా, తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించి, జీవితంలో ఉన్నత ఉద్యోగులుగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయులు మద్దినేని వీరబాబు, సురేందర్, ఫిజికల్ డైరెక్టర్ లలిత, హెల్త్ కేర్ ప్రవళిక, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో 'ఫర్టిలైజర్ యాప్' విధానం వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19




పాత పద్ధతిలో యూరియా పంపిణీ చేయాలని విజ్ఞప్తి "అన్నదాతను రక్షించండి – పంటను కాపాడండి""అన్నదాత బతికితేనే దేశం దబతుకుతుంది" అనే భావంతో ప్రభుత్వం ఆలోచించాలిములుగు జిల్లా వ్యాప్తంగా చిన్న, సన్నకారు రైతులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫర్టిలైజర్ యాప్' విధానం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రెండు ఎకరాల వరి పొలం సాగు చేస్తున్న రైతులు స్మార్ట్‌ఫోన్ సౌకర్యం లేక యూరియా బుక్ చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో అనేక మంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం వల్ల యాప్ ద్వారా నమోదు చేయడం, బుకింగ్ చేయడం సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వరి నాట్లు వేసి రెండు నెలలు దాటుతున్నా ఎరువులు అందక పంట ఎదుగుదల ఆగిపోతుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. సరైన సమయంలో యూరియా అందకపోతే దిగుబడి తీవ్రంగా పడిపోవచ్చని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం యూరియా పక్కదారి పట్టకుండా నియంత్రణ కోసం 'ఫర్టిలైజర్ యాప్' విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే క్షేత్రస్థాయిలో అమలులో ఎదురవుతున్న సమస్యలు అన్నదాతలకు శాపంగా మారుతున్నాయి. ఒకరిద్దరి సమస్య కాకుండా స్మార్ట్‌ఫోన్ వినియోగం లేని అనేక మంది రైతులు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.రైతుల ప్రధాన డిమాండ్లను ఆలోచించాలని,స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు ప్రత్యామ్నాయ విధానం కల్పించాలి.పాత విధానంలోనే ఎరువుల పంపిణీ చేపట్టాలి.గ్రామ స్థాయిలో వ్యవసాయ అధికారుల ద్వారా నమోదు సదుపాయం కల్పించాలి. వరి పంటను కాపాడేందుకు అత్యవసరంగా యూరియా సరఫరా చేయాలని రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని, లేదంటే పంట నష్టపోయే ప్రమాదం ఉందని బాధితులు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు."అన్నదాత బతికితేనే దేశం బతుకుతుంది" అనే భావంతో ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలి" అని రైతులు కోరుతున్నారు.

# కేసముద్రం(వి)లో మృతుల కుటుంబాలకు 75 కిలోల బియ్యం అందజేత

కేసముద్రం, ఫిబ్రవరి 19



కేసముద్రం మున్సిపాలిటీ పరది కేసముద్రం(వి)లో ఇటీవల అకాల మరణం చెందిన కొలిపాక నాగరాజు, బొల్లోజు ప్రార్ధనచారిల మృతికి సంతాపం తెలుపుతూ టీపీసీసీ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ ఇరు కుటుంబాలకు 75 కేజీల చొప్పున అందించిన బియ్యాన్ని ఆయా కుటుంబాలకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కేసముద్రం విలేజ్ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మాజీ వార్డ్ సభ్యురాలు మేకల లచ్చమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సోసకండ్ల సుభాష్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గుండు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెండెల లక్ష్మణ్, గూబ వెంకన్న, కొలిపాక శ్రీను పాల్గొని మృతుల కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

# గడువు తీరాక అనధికార నిర్మాణాలపై చర్యలు

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

అక్రమ కట్టడాలపై రెడ్ పెయింటింగ్‌తో మార్క్

మిగిలిన 11 వేల నోటీసులు వెంటనే జారీ చేయండి

క్షేత్రస్థాయిలో స్వయంగా అకస్మిక తనిఖీలు చేస్తాం

ఒత్తిడులకు గురయ్యి తప్పులు చేయొద్దు





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగర పరిధిలో అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలపై లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్‌యస్), బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ (బిపియస్) ల గడువు తీరిన తర్వాత తీసుకునే చర్యలను సంబంధిత వ్యక్తులకు స్పష్టంగా వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందికి సూచించారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా పథకాల దరఖాస్తులు, వాటి స్థితి, నోటీసుల జారీ, తదితర ప్రక్రియల పురోగతిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతుల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సమర్థవంతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గి తప్పులు చేయరాదని స్పష్టం చేశారు. విధుల్లో తాను ఎప్పుడూ తప్పు చేయనని, చేయమని కూడా చెప్పనని, అదే విధంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడులకు లోనై పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిపియస్ పథకం గడువు వచ్చే నెల 11తో ముగుస్తుందని, 20 వేల అనధికార నిర్మాణాలను గుర్తించగా ఇప్పటివరకు కేవలం 9 వేల నోటీసులే జారీ చేయడం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే మిగిలిన 11 వేల నోటీసులు జారీ చేయాలని, గుర్తించిన అనధికార నిర్మాణాలపై రెడ్ పెయింట్‌తో "బిపియస్–2025" అని స్పష్టంగా గుర్తులు వేయాలని ఆదేశించారు.ఇకపై తాను క్షేత్రస్థాయిలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నోటీసులు జారీ చేయకపోతే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌లపై బాధ్యులు చేసి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎల్ఆర్‌యస్‌కు సంబంధించి 2,501 దరఖాస్తుల ద్వారా రూ.11.84 కోట్లు, బిపియస్‌కు సంబంధించి 912 దరఖాస్తుల ద్వారా రూ.1.92 కోట్ల నిధులు నగరపాలకకు జమ అయ్యాయని తెలిపారు. అయితే నగర పరిధిలో దాదాపు 360కు పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటిలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నగర ప్రజలు అనధికార లేఅవుట్లు, నిర్మాణాల క్రమబద్ధీకరణ అవసరాన్ని గ్రహించి చట్టబద్ధత పొందేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జీ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత









కర్నూలు ఎస్పీ ఆదేశాలతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు..

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం, అవగాహన పెంపొందించడం మరియు అత్యవసర సమయంలో తక్షణ సహాయం అందించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాలలో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నారు. మహిళల పై నేరాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై చైతన్యం కల్పించారు. శక్తి యాప్ , అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన డయల్ 112 , డయల్ 100 , 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్, పోలీసు సేవల గురించి వివరించారు.మహిళలు , బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేయడంలో వెనుకాడవద్దని సూచించారు.ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని, మహిళల భద్రతే మా ప్రధాన లక్ష్యం అని పోలీసు అధికారులు హామీ ఇచ్చారు.

# సలకలకొండ లో ఉపాధి అవినీతి కొండ

పనులు లేవు గాని డబ్బులు స్వాహా

వలస కూలీలే..ఉపాధి కూలీలా?

అధికారుల నిర్లక్ష్యం ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిమయం

సోషల్ మీడియాలో వైరల్ అయినా ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి బాగోతం వార్త






ఆదోని (పల్లె వెలుగు):

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలందరికీ పని కల్పించాలని సంకల్పంతో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెడితే, ఈ పథకాన్ని కొంతమంది అవినీతి అనకొండలు వారి అక్రమ ఆదాయాలకు తెరలేపుతున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉపాధి కూలీలు ఎంతో శ్రమించి పనిచేస్తే వారికి 200 నుంచి 250 రూపాయలు కూలి మాత్రమే అందుతుంది. పూర్తిస్థాయిలో ఉపాధి కూలీలకు వేతనాలు అందడం లేదు. కానీ ఉపాధిలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది వారి అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఉపాధిని ఏర్పాటు చేసుకున్నారని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో కూడా అనేక గ్రామాలలో ఇదే తంతు జరిగిన అధికారులు తీరు గాని ఉపాధి ఇబ్బంది తీరుగాని ఏమాత్రం మారలేదు. వారి అక్రమ ఆదాయానికే మగ్గుచూపుతున్నారే తప్ప ఏమాత్రం ఉపాధి కూలీలకు న్యాయం చేయడం లేదని తెలుస్తుంది. గురువారం ఉన్నట్టుండి సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవడంతో ఉపాధిలో అవినీతి కొండ గుట్టురట్టు అయింది. ఆదోని మండల పరిధిలోని సలకలకొండ గ్రామంలో ఉపాధి అవినీతి కొండ పై గ్రామస్తులు బహిరంగంగా విమర్శలు గుప్పించడమే కాకుండా అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు విశ్వసనియ సమాచారం మేరకు తెలుస్తుంది. ఇది అధికారులకు తెలిసే జరుగుతుందా లేక వారికి తెలియకుండా జరుగుతుందో అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకడం లేదు. గ్రామంలో పనులు చేయకపోయినా చేసినట్లు అధికారులను పని దగ్గరికి తీసుకెళ్లి తనకు అనుకూలమైన విధంగా మలుచుకొని ఉపాధి కూలీల సొమ్మును స్థానికంగా ఉన్న ఉపాధి సిబ్బంది దోచుకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. కానీ గ్రామంలో లేకపోయినా వలస కూలీలే ఉపాధి కూలీలుగా నమోదు చేసి వేరే వారి ఫోటోలు సైతం అందులో పొందుపరిచే విధంగా చేసి ఉపాధి సొమ్ము కాజేశారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ విధంగా ఉపాధి సిబ్బంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు కుమ్మక్కై అవినీతికి తెరలేపుతున్నారని ఇప్పటికే వామపక్ష నాయకులు అనేక సందర్భాల్లో తెలిపారు. ప్రభుత్వాలు మారిన ఫీల్డ్ అసిస్టెంట్లు మారిన ఉపాధి కూలీల తలరాతలు మాత్రం ఏమాత్రం మారలేదు. ఉపాధి కూలీల చెమట చుక్కతో రక్తపు ముద్దలు తిని గతంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు అవినీతికి అంతం లేకుండా పోయిందని తెలుస్తుంది. కానీ సోషల్ ఆడిట్ లో మాత్రం నోట్ల కట్టలతో వచ్చిన వారిని కట్టేస్తున్నారు తప్ప ఏమాత్రం వారి చేసిన అవినీతిని బయట పెట్టడం లేదని తెలుస్తుంది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఈ వార్త ఎంతవరకు నిజమో తెలియాలంటే పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు విచారణ చేస్తే తప్ప ఫీల్డ్ అసిస్టెంట్ బాగోతం బయటకు రాదు. లేదా గ్రామస్తులు ఒక అడుగు ముందుకు వేసి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి విచారణ చేయమని డిమాండ్ చేస్తే అప్పుడు ఆ ఫీల్డ్ అసిస్టెంట్ యొక్క అవినీతి మొత్తం ప్రజల ముందుకు రావడం ఖాయం.ఏది ఏమైనా ఈ వార్తకు సమాధానం కావాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మద్యం సేవించి వాహనం నడపడం నేరం









**కర్నూలు ఎస్పీ ఆదేశాలతో విస్తృత పోలీస్ తనిఖీలు.**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులు, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను పరిశీలించి అవసరమైన పత్రాలు తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం (ణతీబఅని & ణతీఱఅజవ), ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. ప్రజలు పోలీస్ శాఖతో సహకరించి, అనుమానాస్పద కార్యకలాపాల పై వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

# తెలంగాణ ప్రభుత్వం ఒంటిపూట బడులపై ఆదేశాలు






- -మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు మొదలు
- -ప్రతిరోజు ఉదయము 8 గంటలకు తరగతులు ప్రారంభం
- -12:30 గంటలకు మధ్యాహ్న భోజనం అందిస్తారు.
- -పదవ తరగతి పరీక్ష కేంద్రాల పాఠశాలలకు 1 గంటలకు తరగతులు మొదలవుతాయి

**ములుగు జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 19 పల్లె వెలుగు**

తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సమయ పట్టిక ప్రకారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. అనంతరం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తారు. అయితే పదో తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. అలాంటి పాఠశాలల్లో మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.(వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుండి ప్రారంభమవుతాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. 2026-27విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభమవుతాయని పేర్కొంది.ఇక రంజాన్ సందర్భంగా కూడా పాఠశాల సమయాల్లో మార్పులు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ మరియు ఎయిడెడ్ ఉర్దూ మీడియం పాఠశాలల్లో ప్రత్యేక టైమ్‌టేబుల్ అమలు చేయాలని ఆదేశించారు. ఆ పాఠశాలల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. అవసరమైతే వారానికి ఒక రోజు అదనంగా తరగతులునిర్వహించవచ్చని కూడా విద్యాశాఖ సూచించింది. విద్యార్థుల ఆరోగ్యం, పరీక్షల నిర్వహణ, మతపరమైన సందర్భాలను సమన్వయం చేస్తూ ఈ మార్పులు చేపట్టినట్లు అధికారులువెల్లడించారు. తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# వైద్య ఆరోగ్య - స్త్రీ శిశు సంక్షేమ శాఖలపై కలెక్టర్ సమీక్ష





**క్షేత్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 19పల్లె వెలుగు**

క్షేత్రస్థాయిలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసే బ్రూణ హత్యల నివారణ, మాతా శిశు హత్యల తగ్గుదల, ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖలపై ప్రోగ్రాం అధికారులు, మండల వైద్యాధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు, సూపర్ వైజర్ లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాలను తగ్గించాలని, భృణ హత్యలను నివారించాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ నిర్వహించాలని, లింగ నిర్ధారణ చేయడం నేరమని తెలియజేసే విధంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆడపిల్లలను సంరక్షించాలని, ప్రస్తుత ఆధునిక వైద్యశాస్త్రంలో సాధించిన ప్రగతి వలన గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు అనేక ఆధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు, ప్రక్రియలు పరీక్షలు, చౌకగా అందుబాటులో ఉన్నందున, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి దుర్వినియోగం చేస్తున్నారని, దీనిని అరికట్టేందుకు, ప్రభుత్వం (నియంత్రణ మరియు దురుపయోగ నివారణ చట్టం) 1994 పిసిపిఎన్డిటి, ప్రవేశపెట్టి క్షేత్రస్థాయిలో నిఘా, తఖీలు నిర్వహించి పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ చట్టంపై మరింత వేగంగా జిల్లాలో అవగాహన కల్పించాలని సూచించారు. అందుకు క్షేత్రస్థాయిలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, సిడిపిఓలు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో కలిసి పనిచేసి చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని సూచించారు. అందుకు పోలీస్ యంత్రాంగం సహాయం తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారంతో పాటు చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్య బోధనలు అందించాలని, స్త్రీ, శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పక్కాగా క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఆడపిల్లలను సంరక్షించాలని, భృణ హత్యలకు అస్సలే పాల్పడవద్దని, పుట్టే శిశువు ఆడ, మగ అయినా స్వీకరించాలని, అందుకు



స్వచ్ఛంద సంస్థలు, జిల్లా స్థాయి కమిటీలు, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పని చేస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పక్కాగా ఈ చట్టంపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ప్రతి మాసము క్రమం తప్పకుండా ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న హాస్పిటల్స్ ను గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంక్షేమ శాఖ అధికారిని సబిత, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ నాగవాణి, అన్ని మండలాల వైద్య అధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## మంగమ్మ కుటుంబానికి అండగా రంగాపురం గ్రామ నాయకులు

**కేసముద్రం, ఫిబ్రవరి 19**



రంగాపురం గ్రామానికి చెందిన మాలోత్ మంగమ్మ ఇటీవల స్వర్గస్థులవగా గురువారం మంగమ్మ దశదిన కర్మ సందర్భంగా గ్రామ నాయకులు మంగమ్మ నివాసానికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇలాంటి కష్టసమయంలో మంగమ్మ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో, మంగమ్మ కుమారులు హరిలాల్, శ్రీనివాస్, బాబులకు ఖర్చుల నిమిత్తం నాయకులు అందరూ కలిసి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగమ్మ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మంగమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కందునూరి మహేష్, మాలోత్ జనార్ధన్, భూక్యా లింగ్యా, బొట్టు రమేష్, భూక్య వీరన్న, భూక్య కరుణాకర్, జాటోత్ రాజేందర్, భూక్య రఘుపతి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కేసముద్రం, ఫిబ్రవరి 19**

:కేసముద్రం మున్సిపల్ పరిధిలోని విలేజ్ కేసముద్రంలో శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని చత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ అని కొనియాడారు. శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డ్ కౌన్సిలర్ మేకల శారద సురేష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, కనుకుల రాంబాబు, ఎలగలబోయిన అనిల్, మాసాడి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పునూతుల రమేష్, సముద్రాల మహేష్, కముటం స్వామి, నారబోయిన రమేష్, కుమార్, దేవేందర్, గూబ శ్రీకాంత్, రుద్ర సందీప్, సునీల్ యాదవ్, సట్ల అనూన్, శివ, కార్తీక్ రెడ్డి, కోడి కుమార్, తోట భరత్, శ్రీనివాస చారి, సందీప్ చారి, యాసీన్, సాదిక్, ఆరిఫ్, అయుబ్ తదితరులు పాల్గొన్నారు.

## తాత జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన మనవళ్ళు

**అర్పనపల్లి ప్రాథమిక పాఠశాలలో కార్యక్రమ నిర్వహణ.**

**కేసముద్రం, ఫిబ్రవరి 19**



:సేవా భావం, సమాజంపై మమకారం ఉంటే మనిషి లేకపోయినా ఆయన ఆలోచనలు నిలిచిపోతాయని మరోసారి రుజువైంది. అర్పనపల్లి గ్రామ అభివృద్ధి, విద్యాభివృద్ధికి కృషి చేసిన వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థంగా గ్రామంలో గురువారం ఆయన మనవళ్ళు అర్ణవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా అవసరమైన సుమారు ఎనిమిది వేల రూపాయల విలువగల పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులను పంపిణీ చేసి, పాఠశాల ఉపాధ్యాయులకు డైరీలను అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా వేం పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్ణవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి మాట్లాడుతూ మా తాత ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమై గ్రామాభివృద్ధికి కృషి చేశారని, ఆయన సేవాస్ఫూర్తిని మేము కొనసాగించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గరపడుతున్న వేళ విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో ఉత్సాహాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు.

## ముత్తాత సమాధి కోసం 19 ఏళ్ల అన్వేషణ



ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19

ఇంగ్లండ్ నుంచి హైదరాబాద్‌కు బ్రిటిష్ పౌరుడు. 130 ఏళ్ల క్రితంహైదరాబాద్‌లో కన్నుమూసిన తన ముత్తాత సమాధిని గుర్తింపు. సికింద్రాబాద్ రెజిమెంట్‌లో లెఫ్టినెంట్‌గా పని చేశారు.1906 ఆగస్టు 4న అనారోగ్యంతో తిరుమలగిరి ఆసుపత్రిలో కన్నుమూశారు. దేశాలు ఖండాలు దాటిన ప్రేమ, అనుబంధాలకు సరిహద్దులు ఉండవన్న మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది ఓ భావోద్వేగ ఘటన. ఏకంగా 130 ఏళ్ల క్రితంహైదరాబాద్‌లో కన్నుమూసిన తన ముత్తాత సమాధిని వెతుక్కుంటూ ఇంగ్లండ్‌కు చెందిన ఓ బ్రిటిష్ పౌరుడు నగరానికి రావడం విశేషం.ఇంగ్లండ్‌కు చెందిన రాబిన్ డిక్సన్ తన ఇంట్లోని పాత దస్త్రాలను పరిశీలిస్తూ ఉండగా, తన ముత్తాత చార్లెస్ విల్సన్ బ్రిటిష్ ఇండియాలో మరణించారని తెలుసుకున్నారు. 1880లో బ్రిటిష్ సైన్యంలో చేరిన చార్లెస్ విల్సన్ బెంగళూరు, మద్రాసు ప్రాంతాల్లో సేవలందించారు. అనంతరం సికింద్రాబాద్ రెజిమెంట్‌లో లెఫ్టినెంట్‌గా పనిచేస్తూ 1906 ఆగస్టు 4న అనారోగ్యంతో తిరుమలగిరి ఆసుపత్రిలో కన్నుమూశారు. అప్పటికి ఆయన వయసు 48 సంవత్సరాలు.తన పూర్వీకుడి సమాధి ఎక్కడుందో తెలుసుకోవాలని రాబిన్ గట్టిగా సంకల్పించారు. దాదాపు 19 ఏళ్ల పాటు బెంగళూరు, చెన్నై, సికింద్రాబాద్ ప్రాంతాల్లో అన్వేషణ కొనసాగించారు. ఈ క్రమంలో స్థానిక జర్నలిస్ట్ రవిరెడ్డి సహకారంతో, ఎనిమిది నెలల క్రితం సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి 'సెమెట్రీ-12'లో చార్లెస్ విల్సన్ సమాధిని గుర్తించగలిగారు.ఈ విషయం తెలిసిన వెంటనే రాబిన్ తన భార్య లిన్‌తో కలిసి ఇంగ్లండ్ నుంచి ప్రత్యేకంగా హైదరాబాద్‌కు చేరుకున్నారు. ముత్తాత సమాధిపై తెల్ల గులాబీలు ఉంచి భావోద్వేగంతో నివాళులర్పించారు. "ఈ క్షణం కోసమే ఇన్నేళ్లుగా ఎదురుచూశాను" అని రాబిన్ కన్నీటి పర్యంతమయ్యారు. ఒక శతాబ్దానికి పైగా సాగిన అనుబంధం, 19 ఏళ్ల అన్వేషణతో సఫలమై ముగిసింది. కుటుంబ బంధాలకు, పూర్వీకులపై ఉన్న మమకారానికి ఇది అరుదైన ఉదాహరణగా నిలిచింది.

## మధ్యాహ్న భోజనం కార్మికురాలి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్





ములుగు జిల్లా బ్యూరో

ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండల కేంద్రంలో గల చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న అనిరెడ్డి మణెమ్మ ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో శ్రమకోర్చి పనిచేస్తున్నారు మధ్యాహ్న భోజన కార్మికుల తరపున ఏఐటీయూసీ యూనియన్ ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలిచింది గత ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండానే కాలయాపన జరపడం జరిగింది కావున ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం అయినా మధ్యాహ్న భోజన కార్మికులను మరియు అనిరెడ్డి మణెమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని చెప్పి ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల ములుగు జిల్లా అధ్యక్షురాలు సామ రమా లక్ష్మి మరియు సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి వడి సారయ్య మరియు తదితరులు తదితర సంఘాలకు చెందిన నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డొక్క సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం తనిఖీ







**-ఎంపీడీవో వై, పుల్లయ్య**

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 19

నందవరం గ్రామంలో ఎస్సీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని తనిఖీ చేయడమైనది. ప్రభుత్వం వారి మెనూ ప్రకారం రోజు నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని తయారీదారులకు తెలిపారు స్కూల్ టీచర్లతో సిలబస్ గురించి అడిగి, ఐదవ తరగతి పిల్లల పఠన సామర్థ్యంను పరిశీలించడ మైనది. స్కూలుకు పక్కన ఉన్న రెండవ అంగన్వాడి కేంద్రంలో అటెండెన్స్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, హోమ్ డెలివరీ రిజిస్టర్లను తనిఖీ చేసి పిల్లలకు జ్ఞాపకశక్తి పెరిగే విధంగా పదాలు నేర్పించాలని, పిల్లలు అందరూ స్కూల్కు వచ్చేలా చూసుకోవాలని అంగన్వాడి టీచర్ హాజర పట్టికలో విజిట్ చేశారు మండల విద్యాధికారి రఘునాథ్, డిప్యూటీ ఎంపీడీవో రామచంద్ర పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శ్రీశైలం దేవస్థానానికి భారీగా హుండీ ఆదాయం









**శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారి ఉభయ ఆలయాల హుండి లెక్కింపు**

**13 రోజుల మల్లన్న హుండీ ఆదాయం 5 కోట్ల 61 లక్షలు 81 వేల 535 నగదు**

**124 గ్రాములు 500 మిల్లీ గ్రాములు బంగారం,5 కేజీల 550 గ్రాముల వెండి లభించాయి**

**నగదు బంగారంతో పాటు వివిధ విదేశీ కరెన్సీ లెక్కింపులో లభ్యం**

పల్లె వెలుగు శ్రీశైలం.....

శ్రీశైల మహా క్షేత్రంలో జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,61, 81,535/- నగదు రాబడిగా లభించింది.కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 13 రోజులలో సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 124 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 5 కేజీల 550 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 22 యుఎస్ఏ డాలర్లు, 10 యు.ఎ.ఇ దిర్హామ్స్, 5 - సౌదీరియాల్స్, 4- సింగపూర్ డాలర్లు, 25 - ఇంగ్లాండు పౌండ్స్, 1 - మలేషియా రింగిట్స్, 100 - ఓమన్ బైసాలు, 15 ఆస్ట్రేలియా డాలర్లు, 5- యూరోలు, 1 కత్తారు రియాల్స్, 1- ఓమన్ రియాల్స్, 100 థాయిలాండ్ భట్స్ ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండీల లెక్కింపులో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా శ్రీశైలం ఆలయం మూసివేత


**ఉదయం 6 నుండి రాత్రి 7:30 వరకు ఆలయ ద్వారాలు మూసివేత**

**గ్రహణం కారణంగా శ్రీశైలంలో అన్ని ఆర్జిత సేవలు, కల్యాణోత్సవాలు రద్దు**

**మార్చి 3న ఉదయం 4:30 నుండి 5:30 వరకు తిరిగి రాత్రి 9:00 నుండి 10:30 వరకు మాత్రమే భక్తులకు దర్శనలకు అనుమతి**

పల్లె వెలుగు శ్రీశైలం...

సాక్షిగణపతి,హాఠకేశ్వరం,శిఖరేశ్వరం వంటి పరివార ఆలయాలు కూడా మూసివేత. మార్చి 3వ తేదీన ఆలయంలో అన్నప్రసాద వితరణ పూర్తిగా నిలుపుదల రాత్రి 7:30 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి, సంప్రోక్షణ అనంతరం రాత్రి 9 గంటలకు దర్శనాలు ప్రారంభం. నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవస్థానంలో వచ్చే నెల మార్చి 3వ తేదీన చంద్రగ్రహణం ఏర్పడనున్న నేపథ్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం ఆలయ ద్వారాలను మూసివేస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. చంద్రగ్రహణం ప్రభావంతో మార్చి 3వ తేదీన ఆలయ ద్వారాలను ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు ఈ క్రమంలో భక్తులకు కీలక సూచనలు జారీ చేసింది గ్రహణం కారణంగా ఆ రోజున నిర్వహించాల్సిన అన్ని ఆర్జిత సేవలు,పరోక్ష సేవలు, మరియు శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణోత్సవ టికెట్లను పూర్తిగా రద్దు చేశారు ప్రధాన ఆలయంతో పాటు సాక్షిగణపతి,హాఠకేశ్వరం,ఫాలధార-పంచధార,శిఖరేశ్వరం వంటి ఉపాలయాలను కూడా మూసివేయనున్నారు మార్చి 3 తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి సుప్రభాత సేవ,ప్రాతఃకాల పూజలు నిర్వహిస్తారు కేవలం ఉదయం 4:30 నుండి 5:30 వరకు మాత్రమే భక్తులకు అలంకార దర్శనం కల్పిస్తానన్నారు



గ్రహణం అనంతరం రాత్రి 7:30 గంటలకు ద్వారాలు తెరిచి ఆలయ శుద్ధి,సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు తర్వాతే రాత్రి 9:00 గంటల నుండి 10:30 గంటల వరకు భక్తులకు తిరిగి దర్శన భాగ్యం కలుగుతుందని గ్రహణం కారణంగా ఆ రోజంతా అన్నప్రసాద వితరణ ఉండదని,భక్తులు ఈ మార్పులను గమనించి సహకరించాలని ఆలయ ఈవో ఏం.శ్రీనివాసరావు కోరారు.

# ధాన్యం రైతుకు బోనస్ ఇస్తుంటే కేరళపై ఆంక్షలు పెడతారా

**కేంద్రంపై వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆగ్రహం**

పల్లె వెలుగు



ధాన్యం రైతులను ఆదుకునేందుకు కేరళ ప్రభుత్వం ఇస్తున్న బోనస్‌పై ఆంక్షలు పెట్టడం సరికాదని మాజీ మంత్రి, ఎస్‌కెఎం రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం ధాన్యం రైతులకు ఇస్తున్న రూ.630 బోనస్‌ను నిలిపివేయాలంటూ ఇటీవల కేంద్రం జారీ చేసిన ఆదేశాలను ప్రస్తావించారు. ఆ ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కేరళ పభుత్వం వరి, గోధుమలకు బోనస్ ఇవ్వరాదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీకి లేఖ రాయటాన్ని ఖండించారు. కొంతకాలంగా కనీస మద్ధతు ధర ఇవ్వాలని రైతు సంఘాలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా బోనస్ ఇచ్చే వారిపై కేంద్రం ఆంక్షలు విధించడం సరికాదని తెలిపారు.కనీస మద్దతు ధర అన్ని పంటలకు రైతులకు ఇవ్వాల్సిన కేంద్రప్రభుత్వం కేరళ రాష్ట్రం ఇస్తుంటే, ఓర్వలేక రాజకీయ కక్ష పూరితమైన చర్యలకు పూనుకోవడం మానుకోవాలన్నారు.

# విద్యుత్ సంస్థలో అవినీతిపై ప్రభుత్వం ఉక్కుపాదం

## -8 మంది ఇంజినీర్ల సస్పెన్షన్...

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 పల్లె వెలుగు**

దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. అవినీతిపై ఫిర్యాదులు..విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు




స్పష్టమైన ఆధారాలు లభించాయి. డిజిటల్ మార్గాల్లో లంచాల స్వీకరణ..విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు ( ఏ డి ఈ ), అసిస్టెంట్ ఇంజినీర్లు ( ఏ ఈ ), సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం కఠిన వైఖరి.. అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

# తెలంగాణలో మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు -ముహూర్తం ఫిక్స్

**(పల్లె వెలుగు దినపత్రిక):**

సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అందిస్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్ధమవుతున్నారు. మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగుతున్నట్లు సమాచారం.(తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 28న 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి



మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. పెండింగ్ హామీల అమలుకు నిధుల కేటాయింపు. అధికారంలోకి వచ్చి రెండున్నారేళ్లు పూర్తి కానుండటంతో... ప్రభుత్వం పెండింగ్ హామీల అమలు దిశగా కసరత్తు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ 2, 500 .. అదే విధంగా పెన్షన్ రూ 4,000 కు పెంపు పైన ప్రకటన ఉండే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా.. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బడ్జెట్ సమావేశాలపై అధికారిక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సంక్రాంతి సమయంలోనే ఈ రెండు పథకాల అమలు పైన ప్రకటన ఉంటుందని భావించారు. అయితే, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆలస్యం అయింది. త్వరలో జెడ్పీ ఎన్నికలతో పాటుగా మూడు కార్పోరేషన్లు గా విభజించిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో... సంక్షేమంతో పాటుగా పెండింగ్ హామీల అమలు పైన బడ్జెట్ లో ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యం లో బడ్జెట్ పైన రాజకీయంగానూ ఆసక్తి నెలకొంది.

# 23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు

**(పల్లె వెలుగు దినపత్రిక):**

ప్రజాశక్తి పార్వతీపురంరూరల్: ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇందిరా, పార్వతీపురం అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు అలివేలు, గౌరీమణి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇందిర మాట్లాడుతూ పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని, వీరికి వేతనాల పెంపు, తదితర సమస్యలు పరిష్కరించాలని 2023 డిశంబర్లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె ముగింపు సందర్భంగా నేటి నాయకులు హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వంగా ఏర్పడిన తర్వాత కూడా అంగన్వాడీల వేతనాలు పెంచలేదని విమర్శించారు. అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేస్తామని జిఓ 8 ఇచ్చారని, అయితే నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టం అమలుచేయడానికి నిబంధనలు రూపొందించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 డిశంబర్ తర్వాత కొంత మంది రిటైర్మెంట్ అయ్యారని, కొంత మంది సర్వీసులో ఉండి మరణించారని వారికి ఎటువంటి బెనిఫిట్ రావడంలేదని తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలుకావడం లేదనీ, హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్యం వల్ల అర్హులు ప్రమోషన్లు కోల్పోతున్నారని దీన్ని వెంటనే అరికట్టాలని కోరారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం ఇస్తున్న స్నాక్స్‌ను నిలిపివేయడం



దారుణమన్నారు. ఈ సమస్యలపై ఈనెల 23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు, ప్రాజెక్టు, జిల్లా స్థాయిల రిలే నిరాహార దీక్షలు, మార్చి 2న విజయవాడలో మహాధర్నా జరగనుందని, కావున అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, గ్రాట్యూటీ అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించి, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేడా లేకుండా అందరికీ అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మేనెల అంతా వేసవి సెలవుల జిఓ వెంటనే ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళనను మరింత ఉధృత చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్టార్ నాయకులు కె.రాజేశ్వరి, జ్యోతి, గౌరి, కృష్ణవేణి, సాయి, లక్ష్మి, చిన్నమ్ములు, టి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పాచిపెంట : అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల వేతనాలు పెంచాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి అనంతలక్ష్మి వినతి పత్రం అందజేశారు. యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు కె.పార్వతీదేవి, దాలమ్మ, ఎన్.బంగారమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 23, 27 వరకు ప్రాజెక్టుల్లో, అలాగే జిల్లా కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించి, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేడా లేకుండా అందరికీ అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మేనెల అంతా వేసవి సెలవుల జిఓ వెంటనే ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళనను మరింత ఉధృత చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్టార్ నాయకులు కె.రాజేశ్వరి, జ్యోతి, గౌరి, కృష్ణవేణి, సాయి, లక్ష్మి, చిన్నమ్ములు, టి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పాచిపెంట : అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల వేతనాలు పెంచాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి అనంతలక్ష్మి వినతి పత్రం అందజేశారు. యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు కె.పార్వతీదేవి, దాలమ్మ, తర్వాత కూడా అంగన్వాడీల వేతనాలు పెంచలేదని విమర్శించారు. ఎన్.బంగారమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.ఈశ్వరరావు, ప్రాజెక్ట్ నాయకులు రమాదేవి, రవణమ్మ, శృతి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో పెరుగుతున్న దుమ్ము కాలుష్యం



**వెల్దండ ఫిబ్రవరి 19 పల్లె వెలుగు దినపత్రిక:**

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో దుమ్ము కాలుష్యం స్థానికులకు పెద్ద ఆందోళనగా మారింది. మండల కేంద్రంలో ఓ ఇంటి ముందు పార్కింగ్ చేసిన కారు మీద ఉన్న దుమ్మును చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. 2026 ఫిబ్రవరి నాటికి తాజా సమాచారం ప్రకారం ఇక్కడ గాలి నాణ్యత (ఏక్యూఐ) 107 నుండి 161 మధ్యాహ్నం నమోదు అవుతుందని ప్రముఖ సామాజికవేత్త రామాంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన కారణాలుగా ఉన్న మైనింగ్ కార్యకలాపాలు, రవాణా ఖనిజాలను తరలించే భారీ వాహనాల వల్ల విపరీతమైన దుమ్ము రేగుతోందని , దీనివ ల్ల స్థానికుల్లో దగ్గు , కంటి మంటలు శ్వాసకోశ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు భారతదేశంలో ట్రక్కులు కేవలం మూడు శాతం మాత్రమే ఉన్న వాటి ద్వారా 53% దుమ్ము కాలుష్యం వెలువడి తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుందని స్థానికులు వాపోతున్నారు.

# వెల్దండలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



**వెల్దండ ఫిబ్రవరి 19 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జన్మదిన వేడుకలను సర్పంచ్ మొట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి యువకులంతా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రం చౌరస్తా నుంచి వెల్దండ గ్రామ ఊరు వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క యువకుడు చత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. దేశం కోసం ధర్మం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సభ్యులు, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.?

# భూసార పరీక్షలపై విద్యార్థులకు శిక్షణ





**కేసముద్రం, ఫిబ్రవరి 19**

:కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి రోడ్ లో గల తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలికల గురుకల పాఠశాలలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కళాశాల, 9వ తరగతి విద్యార్థినులకు భూసార పరీక్షలు, మట్టి నమూనా సేకరించే విధానం, భూసార పరీక్షల వలన కలిగే ఉపయోగాలు, నేల ఆరోగ్యంపై పూర్తి స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో 50 రకాల నమూనాలను సేకరించి భూసార పరీక్ష కిట్ ద్వారా కళాశాలలో పరీక్షించి చేయించి ఫలితాలు తెలుపుతామని వ్యవసాయాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, కళాశాల వైస్ ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేందర్, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పలు ఎరువుల దుకాణాల ఎడిఎ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు.

## రాష్ట్రస్థాయి సెమినార్ లో ప్రశంసలందుకున్న కల్వల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్




**కేసముద్రం, ఫిబ్రవరి 19**

స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ (ఎస్ సి ఈ ఆర్ టి) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌లో కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ కు ప్రత్యేక గుర్తింపు సాధించారు. మ్యాథమెటిక్స్ బిహైండ్ మిడ్ డే మీల్ – రియలిస్టిక్ అప్రోచ్ టు లర్నింగ్ మ్యాథమెటిక్స్ అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధన పత్రం రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకుంది. మహబూబాబాద్ జిల్లా నుంచి గణితశాస్త్ర విభాగంలో ఎంపికైన ఏకైక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కావడం విశేషం. మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగించే గణిత సూత్రాలను అన్వయిస్తూ విద్యార్థులకు గణితాన్ని, నిత్యజీవితానికి అనుసంధానం చేసి, విశ్లేషణాత్మక దృష్టిని పెంపొందించే వినూత్న ప్రయత్నానికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ను అభినందించారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆర్థిక సహాయం.**

**ఆదోని (పల్లె వెలుగు):**



ఈరోజు అనగా 19-02-2026 న ఆదోని 18వ వార్డు ఎం ఎం కాలనీలో అనారోగ్యంతో దొరసాలమ్మ (60) మృతి చెందిన సంగతి తెలియగానే, ఆదోని మాజీ శాసనసభ్యులు వై. సాయి ప్రసాద్ రెడ్డి చలించి, మానవతా దృక్పథంతో మృతురాలు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మృతురాలు కు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టాలి

**-ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

**(పల్లె వెలుగు):**

రాష్ట్రంలో ఎత్తిపోతల పథకాల మరమ్మతులను థర్డ్ పార్టీ ఏజన్సీలతో చేయించాలనే ప్రభుత్వ నిర్ణయం ఏళ్లతరబడి కార్యరూపం దాల్చడం లేదని, ఇప్పటికైనా చేపట్టాలని చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. శాసన సభ 'జీరో అవర్'లో గురువారం ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, వీటిలో కొన్నింటికి అత్యవసరంగా మరమ్మతులు చేపట్టాల్సి ఉందని తెలిపారు. జలవనరుల శాఖ నుంచైనా కొంత నిధులు కేటాయించి పనులు చేపట్టాలని కోరారు. వాల్మీకి బోయలను ఎస్‌టిలుగా గుర్తించేందుకు అవరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. వాల్మీకి బోయలు పక్క రాష్ట్రాల్లో ఎస్‌టిల జాబితాలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో మాత్రం బిసిలుగా గుర్తిస్తున్నట్లు చెప్పారు. పోలీసు వ్యవస్థలో ఏళ్లతరబడి పదోన్నతులు కల్పించడం లేదని విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సభ దృష్టికి తెచ్చారు. సిఐలకు డిఎస్‌పిలుగా పదోన్నతులు ఇవ్వడం లేదని, విఆర్‌లో ఉన్న అధికారులకు జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రోటోకాల్ అలవెన్స్‌ను పెంచుతామని గత సమావేశాల్లో హోం మంత్రి హామీ ఇచ్చినా అమలు కాలేదన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా 159 కొత్త అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రభుత్వాన్ని కోరారు. 215 అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటికి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నందికొట్కూరు సరస్వతి అమ్మవారి దేవస్థానానికి రోడ్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతుందని, తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి.జయసూర్య ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. గోదావరి పుష్కరాల సందర్భంగా దేశం నలుమూలల నుంచి వచ్చే యాత్రికులకు అవసరమైన ఏర్పాటు చేయాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయక్ సభ దృష్టికి తెచ్చారు. పుషరఘాట్‌లు, ఇతర అవసరమైన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. మండపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలకు పెంచాలని స్థానిక ఎమ్మెల్యే వి.జోగేశ్వరరావు కోరారు. గత ప్రభుత్వ హయాంలో వంద పడకలు మంజూరుకపోయినా, అయినట్లు మభ్యపెట్టి కొత్త భవనం నిర్మాణాన్ని ప్రారంభించి అసంపూర్తిగా నిలిపివేశారని తెలిపారు.

# ప్రపంచ మార్కెట్‌లో మనమే కొత్త సరుకు

**(పల్లె వెలుగు):**

ఇవాళ మార్కెట్‌లో మన కళ్ళ ముందే ఒక 'కొత్త సరుకు' అవధులు లేకుండా చలామణిలోకి వచ్చింది. అది మీరు అనుకుంటున్నట్లు కృత్రిమ మేధ కాదు. అరుదైన భూ ఖనిజాలు కాదు. ఫార్మాస్యూటికల్స్, ఫైనాన్స్, మీడియాలూ కాదు. నూతన ఇంధన వనరు అంతకన్నా కాదు. మరేం అయి ఉంటుందని ఆలోచిస్తున్నారా? ఆ సరుకు మరేదో కాదు-మీరూ, నేనూ, అతడూ, ఆమె-మనందరం. ఇంతకన్నా పునరుత్పాదక 'సరుకు' ఈ భూ ప్రపంచం మీద మరొకటి ఉండదు. మన భూమ్మీద మానవాళి మనుగడ కొనసాగినంత కాలం ఈ 'సరుకు'కి కొదవ ఉండదు. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం 'అదనపు విలువ' సృష్టించి, దోచుకోవడంలో సిద్ధహస్తురాలని కార్ల్‌మార్క్స్ ఏనాడో వివరించి చెప్పాడు. అదనపు విలువ అంటే సరుకులు ఉత్పత్తి చెయ్యడానికి అవసరమైనంత శ్రమకి మించి కార్మికులతో చేయించే శ్రమ విలువ అని సూక్ష్మార్థం. ఈ అదనపు శ్రమ విలువ పెట్టుబడి పెట్టిన యజమానుల గల్లాలోకి అతి విచిత్రంగా 'లాభం' రూపంలో చేరుతుంది. ఇవాళ అదే పెట్టుబడిదారులు సరుకుల నుండి లాభాలు పిండుకోవడంతోపాటు మనుషులనే కొత్త సరుకుగా చేసుకుని లాభాలు పోగేసుకునేందుకు సిద్ధమయ్యారు. మన సామాజిక జీవితమే ఇప్పుడు వాళ్ళకు అందివచ్చిన భారీ వనరు. మన స్నేహాలు, మన కుటుంబ సంబంధాలు, మన ప్రేమైక జీవితాలు, చదువుకునే రోజుల్లోని మన స్నేహితులు, మన సహ ఉద్యోగులు, మన ఇరుగు పొరుగు వాళ్ళు, మన డిజిటల్ జీవితాలు-అంటే మన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, ఎక్స్ ఖాతాలు, మన ఇ-మెయిళ్ళు, వాట్సప్, టెలిగ్రాం ఖాతాలు ఇలా సమస్తం-మన రాజకీయ మిత్రులు, మనం తినే ఆహారం, కొనే మందులు ఇలా ఒకటేమిటి మన దైనందిన జీవితంలోని ప్రతి కదలికా ఇప్పుడు సరుకుగా మారింది. ఈ వివరాలన్నింటితో మనలో ప్రతి ఒక్కరి డిజిటల్ ఆకృతులను రూపొందిస్తారు. మన గాఢమైన, సాంద్రమైన అనుబంధాలను, మన క్షణకాలపు, ఆశాశ్వతమైన సామాజిక సంబంధాలను తవ్వి తోడుకుంటారు. ఇది సృజనాత్మక విచ్ఛిన్నపు కొత్త పోకడ. ఇక్కడ మనుషుల వ్యక్తిగత గోప్యత, విశ్వాసం, సాన్నిహిత్యం అన్న భావనలకు చిల్లు కాణీ అంత విలువ లేదు. మన ప్రమేయం, మన అనుమతి లేకుండా మన సామాజిక జీవితాలను అరుదైన వనరుగా సేకరిస్తున్నారు. అడ్డూ అదుపూ లేని తవ్వకాలలో మన కథలే వారికి ప్రవేశం కల్పించే 'యాక్సెస్ కోడ్'లు. మనమంతా పెట్టుబడిదారులకు పెద్ద మార్కెట్‌గా దొరికేశాం. మన గురించి సమాచారం తవ్వి తీసుకోవడంలో ఈ మధ్య కాలంలో మూడు ప్రధాన మార్పులు చొటు చేసుకున్నాయి. మొదటిది-అంతర్జాతీయంగా విస్తరించిన ఈ ఆకర్షణ మార్కెట్‌ను రకరకాల పాత్రధారులుగా వశం చేసుకున్నది. మెక్సికో నుండి నేపాల్ వరకు, స్పెయిన్ నుండి ఇండోనేషియా వరకు కథనాల కోసం అంతర్జాతీయ వేట మొదలయ్యింది. స్థానిక పురాణాలు, జానపదాలు, నిశ్చల సాంస్కృతిక రూపాలు-వీటన్నిటినీ పుస్తక ప్రచురణకర్తలు, చలన చిత్రోత్సవాలు, చిత్రకళా ప్రదర్శన నిర్వాహకులు, సాహిత్య బహుమతి నిర్ణాయక కమిటీలు వెంటాడుతున్నాయి. దేనికోసం? ఈ స్థానిక కథనాలకు కొత్త రూపు కట్టి, కొత్త పాత్రలు సృష్టించి విశ్వజనీనంగా మార్చి అమ్మి సొమ్ము చేసుకోవడానికి. నిన్నా మొన్నటి వరకు చలామణి అయిన గ్రహాంతర జీవులు, సూపర్‌మాన్, స్పైడర్‌మాన్‌లు, సైబర్ రాక్షసులు, రక్త పిశాచాలు-వీటికి కాలం చెల్లిపోయినట్లుంది. ప్రస్తుతం మాదక ద్రవ్యాలు, కిరాయి సైనికులు, వలస జీవులు-ఇవే సరికొత్త కథనాలుగా ముందుకు వచ్చాయి. ఇవి సరిహద్దుల వెంబడి నెలకొన్న సంక్షోభాలకు స్థానిక చిరునామాలు కనిపెట్టి ఇవ్వడం వంటివి. కల్పిత వార్తలను వాస్తవ కథనాలుగా, ఇంకా చెప్పాలంటే కాల్పనిక సాహిత్యంగా చలామణిలోకి తీసుకువస్తున్నారు. కొన్ని దశాబ్దాల క్రితం చేతిలో కెమెరాయో, వీడియో రికార్డులో ఉన్న ఎవరైనా వ్యక్తి యుద్ధ క్షేత్రంలోనో, ఉగ్రవాద చర్య సంభవించిన చోటో, నేర ప్రదేశంలోనో మనకు తటస్థపడితే వాళ్ళని ఫొటో జర్నలిస్టులు అనేవాళ్ళం. తొలిగా స్పందించే వీరు చెప్పే కథనాలు యావత్ ప్రపంచాన్ని అప్రమత్తం చేసేవి. అంతర్జాతీయ వార్తాసంస్థల గుండిగను ఎప్పటికప్పుడు వేడివేడి వార్తలతో నింపి వార్చడానికి సిద్ధం చెయ్యడానికి సిండికేట్ న్యూస్ విలేకరులు, స్ట్రింగర్లు, ఖండాంతర కరెస్పాండెంట్లు, వీరందరినీ నడిపించే సామ్రాజ్యవాద అదృశ్య హస్తాలు-ఇంత పెద్ద నెట్‌వర్క్ నడుస్తూ ఉంటుంది. స్థానిక సంఘటనలు, వాటి తాలూకు చిత్రాలలో వేటిని, ఎలా ప్రచారంలో పెట్టాలో వేటిని ఎలా తొక్కిపట్టాలో ఒక పద్ధతి ప్రకారం నిర్ణయం జరిగిపోతుంది. అధికార దొంతరలు ప్రాధాన్యతలను ఎంపిక చేస్తుంటాయి. మీడియాకు ప్రపంచంలో ఎంత మారుమూల చోటికైనా చొరబడే సత్తా ఉంది. ప్రపంచాన్ని మీడియా చూపించిన దృష్టి కోణం నుండి చూడడానికే జనానికి అలవాటు చేస్తుంది. కాబట్టి స్థానిక వార్తలు ఇక ఎంత మాత్రం స్థానిక వార్తలు కాదు. అవి రంగు, రూపు మార్చుకుని అంతరర్జాతీయ పట్టకం నుండి ప్రతిఫలనాలుగా రూపాంతరం చెందుతాయి. ఆ విధంగా వార్తలలో 'స్థానికత' స్థానభ్రంశం చెందింది. అంతర్జాతీయం అనేది ఇప్పుడు ఎంత మాత్రం 'స్థానికత'కు వ్యతిరేకార్థ పదం కాకుండా పోయింది. వాస్తవిక కథనాలా, అవాస్తవిక కథనాలా అన్న దానితో నిమిత్తం లేకుండా మార్కెట్‌లో చలామణిలోకి వచ్చే కథనాలు నూతన భౌగోళికతను సంతరించుకున్నాయి. వీటిని స్థానిక, అంతర్జాతీయ అంశాలని విడగొట్టలేం. ఈ పరిణామాలే మనల్ని సరికొత్త ముడి సరుకుగా మారుస్తున్నాయి. మనల్ని పిండుకోవడానికి, దోచుకోవడానికి వీలయిన సరుకుగా తయారు చేస్తున్నాయి. ఈ సరికొత్త మార్కెట్‌లో అతి సాధారణమైన వ్యక్తులతో సహా ప్రతి ఒక్కరికీ ఒక్కో కథ ఉంటుంది. మనుషులనే కాదు. దేశాలు, బ్యాంకులు, ఆటగాళ్ళ బృందాలు, కార్పొరేట్ కంపెనీలు, నగరాలు, పట్టణాలు ఇలా సమస్త చరాచర జీవులకు ఒక్కో కథనం ఉంటుంది. ఈ కథనాలకే 'మానవీయ ఆసక్తులు' అన్న ముద్దు పేరు పెట్టారు. మనుషులలో ఉండే వైవిధ్యభరితమైన భావోద్వేగాలను, సహజాతాలను, దుర్భలత్వాలనుసిరి, చాట్ జిపిటి తదితర అనేకానేక స్వయం చాలకమైన కంప్యూటర్ అప్లికేషన్లయిన 'బాట్'లు మన కళ్ళకు కట్టించడానికి పోటీలు పడుతుంటాయి. వ్యక్తుల స్వీయ సమాచారం, మారిన అర్థంలో స్థానికత, కథనాల మార్కెట్ల విచిత్రాతి సహజీవనాన్ని నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ, జి5, జియో, సోనీ వంటి అధునాతన వినోద ప్రసారాల ప్లాట్‌ఫారాలయిన ఒటిటి ల ద్వారా తిలకించవచ్చు. ప్రసారాల స్వభావం. గతంలో భారీ స్టూడియోలు, నిర్మాణ-పంపిణీ సంస్థలు, వాటి ద్వారా ఒక బ్రాండ్ ఇమేజ్ సృష్టించడం, భారీ ప్రచారం ద్వారా ప్రేక్షకులను ఆకర్షించడం-ఇంత తంతు నడిచేది వినోద పరిశ్రమను నిర్వహించడానికి. ఇప్పుడు అలాంటి భారీ మౌలిక వసతుల అవసరం లేకుండా ఇంటర్నెట్ మీద ఆధారపడి ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు వినోద ప్రసారాలను మనకు అందుబాటులోకి తీసుకు వస్తున్నాయి. భారీగా విస్తరిస్తున్న ఈ కథనాల ఆర్థిక వ్యవస్థలో అనామధేయులు ఎంతోమంది పుట్టుకు వస్తున్నారు. ఇందులోని పాత్రలు, పాత్రధారులు సాధారణంగా కనిపించే అసాధారణమైన వృత్తిగత జీవితాలను ఎంతో నేర్పుగా అల్లి మనల్ని రంజింపచేస్తుంటారు. భారత దేశంలో నెట్‌ఫ్లిక్స్ విభాగాధిపతిగా ఉన్న రీడ్ హేస్టింగ్స్ అయితే 2018లో తమ కంపెనీ పది కోట్ల మంది వీక్షక చందాదారులను గడించిందని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తున్న స్వీయ ప్రజాస్వామిక ధోరణులకు ప్రతీక ఇది. అయితే ఈ ధోరణులు పూర్తిగా సానుకూలమైనవని మనం భావించలేం. నేను, నా అన్న భావనలు కొన్ని సందర్భాలలో ఇనుమడించిన మెరుగైన విలువల వ్యక్తీకరణగా ఉండొచ్చు. సామూహిక అస్తిత్వంలో ఇమిడి వుండే సమిష్టి స్వేచ్ఛతో పోలిస్తే జన్మత: సంప్రాప్తించే భౌతిక సౌకర్యాలు, సామాజిక నేపథ్యాల ఆధారంగా ఎదిగివచ్చే వ్యక్తులు తమ వ్యక్తిగత స్వేచ్ఛ ద్వారా ఇవి సాధ్యపడ్డాయి అని ప్రకటించుకోవడం ఎంతమాత్రం సబబు కాదనిపిస్తుంది. అయితే ఈ డిజిటల్ యుగంలో ఇటువంటి కథనాలను తవ్వి తియ్యడానికే పెద్ద మార్కెట్ ఏర్పడింది. మానవ సహజాతాలు, అంచనాలు, పర్యవసానాల మీద ఒకప్పుడు ఆయా మనుషులకూ సంపూర్ణ ఆధిపత్యం ఉండేది. ఇవాళ ఆ ఆధిపత్యంతో కృత్రిమ మేధ పోటీ పడుతుంది. ఇప్పుడు మనుషులందరూ క్రెడిట్ స్కోర్లుగా, అనిశ్చిత గణిత సంఖ్యాశాస్త్రంగా, ఆల్గోరిథమ్ గోడౌన్లుగా మారిపోయారు. ప్రముఖ తత్వవేత్త ఛార్లెస్ టేలర్ స్వీయ మూలాల గురించి (సోర్సెస్ ఆఫ్ సెల్ఫ్) అధ్యయనం చేశారు. మనుషులనే కాదు. దేశాలు, బ్యాంకులు, నేర ప్రదేశంలోనో మనకు తటస్థపడితే వాళ్ళని ఫొటో జర్నలిస్టులు అనేవాళ్ళం. తొలిగా స్పందించే వీరు చెప్పే కథనాలు యావత్ ప్రపంచాన్ని అప్రమత్తం చేసేవి. ఆటగాళ్ళ బృందాలు, కార్పొరేట్ కంపెనీలు, నగరాలు, పట్టణాలు ఇలా సమస్త చరాచర జీవులకు ఒక్కో కథనం ఉంటుంది. ఈ కథనాలకే 'మానవీయ ఆసక్తులు' అన్న ముద్దు పేరు పెట్టారు. మనుషులలో ఉండే వైవిధ్యభరితమైన భావోద్వేగాలను, సహజాతాలను, దుర్భలత్వాలనుసిరి, చాట్ జిపిటి తదితర అనేకానేక స్వయం చాలకమైన కంప్యూటర్ అప్లికేషన్లయిన 'బాట్'లు మన కళ్ళకు



కట్టించడానికి పోటీలు పడుతుంటాయి. వ్యక్తుల స్వీయ సమాచారం, మారిన అర్థంలో స్థానికత, కథనాల మార్కెట్ల విచిత్రాతి సహజీవనాన్ని నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ, జి5, జియో, సోనీ వంటి అధునాతన వినోద ప్రసారాల ప్లాట్‌ఫారాలయిన ఒటిటి ల ద్వారా తిలకించవచ్చు. ప్రసారాల స్వభావం. గతంలో భారీ స్టూడియోలు, నిర్మాణ-పంపిణీ సంస్థలు, వాటి ద్వారా ఒక బ్రాండ్ ఇమేజ్ సృష్టించడం, భారీ ప్రచారం ద్వారా ప్రేక్షకులను ఆకర్షించడం-ఇంత తంతు నడిచేది వినోద పరిశ్రమను నిర్వహించడానికి. ఇప్పుడు అలాంటి భారీ మౌలిక వసతుల అవసరం లేకుండా ఇంటర్నెట్ మీద ఆధారపడి ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు వినోద ప్రసారాలను మనకు అందుబాటులోకి తీసుకు వస్తున్నాయి. భారీగా విస్తరిస్తున్న ఈ కథనాల ఆర్థిక వ్యవస్థలో అనామధేయులు ఎంతోమంది పుట్టుకు వస్తున్నారు. ఇందులోని పాత్రలు, పాత్రధారులు సాధారణంగా కనిపించే అసాధారణమైన వృత్తిగత జీవితాలను ఎంతో నేర్పుగా అల్లి మనల్ని రంజింపచేస్తుంటారు. భారత దేశంలో నెట్‌ఫ్లిక్స్ విభాగాధిపతిగా ఉన్న రీడ్ హేస్టింగ్స్ అయితే 2018లో తమ కంపెనీ పది కోట్ల మంది వీక్షక చందాదారులను గడించిందని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తున్న స్వీయ ప్రజాస్వామిక ధోరణులకు ప్రతీక ఇది. అయితే ఈ ధోరణులు పూర్తిగా సానుకూలమైనవని మనం భావించలేం. నేను, నా అన్న భావనలు కొన్ని సందర్భాలలో ఇనుమడించిన మెరుగైన విలువల వ్యక్తీకరణగా ఉండొచ్చు. సామూహిక అస్తిత్వంలో ఇమిడి వుండే సమిష్టి స్వేచ్ఛతో పోలిస్తే జన్మత: సంప్రాప్తించే భౌతిక సౌకర్యాలు, సామాజిక నేపథ్యాల ఆధారంగా ఎదిగివచ్చే వ్యక్తులు తమ వ్యక్తిగత స్వేచ్ఛ ద్వారా ఇవి సాధ్యపడ్డాయి అని ప్రకటించుకోవడం ఎంతమాత్రం సబబు కాదనిపిస్తుందిఅదే ఈ రోజుల్లో అయితే ఆయన 'సోర్సెస్ ఆఫ్ సెల్ఫీ' గురించి చెప్పుకు రావల్సి వచ్చేది. ఎవరైనా సెలబ్రిటీతో తీసుకున్న సెల్ఫీ ఇవాళ బడాయి వ్యక్తీకరణగా మారింది.దగొలుసుకట్టు కథా ప్రవచనం. ఇవాళా, రేపూ స్వీయ కథనాల ప్రసారం ఒక ధోరణిగా ప్రబలిపోతున్నది. ఇవాళ ప్రతి ఒక్కరికీ వీరోచిత సాహస కథనాన్నో, బాధిత కథనాన్నో, త్యాగమయ గాధనో చెప్పుకునే హక్కు వుంది. అవసరపడితే దీనికి సహకారం అందించేందుకు కోచ్‌లు, ఇన్‌ఫ్లుయన్సర్లు, యాప్‌లు, ప్రచురణ ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఇవీ కాదనుకుంటే మన కథనాలను జర్నలిస్టులకు, వినోదాన్ని పంచేవాళ్లకు, ప్రచారకర్తలకు, స్క్రిప్ట్ రైటర్లకు అమ్ముకునే వెసులుబాటు ఉంది. ఈ కథా ప్రవచనాలను చెవులారా వినడానికి, కళ్లారా తిలకించడానికి శ్రోతలు, వీక్షకుల మార్కెట్ అవసరం ఉంది. అదృష్టం కలిసి వస్తే 'యూట్యూబర్ స్టార్'గానో, 'పాడ్‌కాస్ట్ స్టార్'గానో వెలిగిపోవచ్చు. ఈ విధంగా ప్రపంచ మనుషుల మార్కెట్‌లో రెండు నినాదాలు పరస్పరం కలుస్తున్నాయి. ఒకటి ప్రతి ఒక్కరికీ ఓ కథ వుంటుందని. మరోటి అలాంటి ప్రతి కథకూ వీక్షకులుండాలని. ఇటీవలి కాలంలో మన ఇంగితంలోకి ప్రవేశించిన ఈ రెండు భాగాలు ప్రతి గుహాంతర్గర్భాన్ని లోలోతుగా తవ్వేందుకు పురికొల్పుతున్నాయి. స్థానిక పురాణాలు, జానపదాలు, నిశ్చల సాంస్కృతిక రూపాలు-వీటన్నిటినీ పుస్తక ప్రచురణకర్తలు, చలన చిత్రోత్సవాలు, చిత్రకళా ప్రదర్శన నిర్వాహకులు, సాహిత్య బహుమతి నిర్ణాయక కమిటీలు వెంటాడుతున్నాయి. దేనికోసం? ఈ స్థానిక కథనాలకు కొత్త రూపు కట్టి, కొత్త పాత్రలు సృష్టించి విశ్వజనీనంగా మార్చి అమ్మి సొమ్ము చేసుకోవడానికి. మనం తాజాగా కనిపెట్టిన సాధనాలతో మన లోపలి శకలాలను ఆవిష్కరించుకోమంటున్నాయి. ఇప్పుడు మన ముందున్నది మహా బ్రహ్మాండమైన సరుకు. మనలను మనమే తవ్వుకోవాలనే ఆకలితో సాగే సరుకు.నేను, నా అన్న భావనలు కొన్ని సందర్భాలలో ఇనుమడించిన మెరుగైన విలువల వ్యక్తీకరణగా ఉండొచ్చు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com